TEXT PROBLEM WITHIN THE BOOK ONLY

UNIVERSAL
LIBRARY
OU_204847
UNIVERSAL
LIBRARY

# శ్రీభక్తచింతామణి

ఇది

రాజమహేంద్రవరమునందలి దొరతనమువారి

మొదటితరగతి కళాశాలయందు

నాంధ్రోపాధ్యాయులగు


వడ్డాది సుబ్బారాయునిచే


రచియింపఁబడినది.

---


౯ వ కూర్పు.

రాజమహేంద్రవరము.

శ్రీవిద్యానిలయ ముద్రాక్షరశాలయందు

ముద్రింపఁబడినది.

౧౯-౨౦



సర్వస్వామ్యసంకలితము]


[దీని వెల ౦-౫-౦

## —* వేణీసంహారనాటకము. *—

ఇది వడ్డాది సుబ్బారాయకవిగారిచేత వ్రాయఁబడినది అనేక నాటక సమాజములచే అనేకపర్యాయములు అనేకస్థలములయందు ప్రదర్శింపఁబడినది దీనిని గుఱించి విశేషముగ వ్రాయవలసినపని యేమున్నది? క్రొత్తకూర్పు ముద్దులు మూటగట్టుచున్నది. వెల రు 1—0—0

## —* రాణీసంయుక్త. *—

ఈగ్రంథము శ్రీవేలాల సుబ్బారావుగారిచే వ్రాయఁబడిన ఒరిజనల్ నవల. ఇందలి కథాభాగ మేది యన, హిందువుల రాజ్యసమాప్తితో మహమ్మదీయులు రాజ్యస్థాపనము చేయుట. కథాచమత్కృతి వర్ణింప నలవికాదు. ఈనవల నాల్గునాటకముల రచనములకు మార్గదర్శియై ఆంధ్రప్రపంచమున నవలాప్రీతి మిక్కుటముగఁ జేసినది. వెల రు 0—12—0

## —* మహాపురుషులజీవచరిత్ర. (3 భాగములు) *—

ఇది విఖ్యాతకవులగు చిలకమర్తి లక్ష్మీనరసింహకవిగారిచే వ్రాయఁబడినవి. దీనిని జదువుటవలన గొప్పగొప్పభావములు గలిగి గొప్పవారగుట నిస్సందేహము. దీనిని జదివి అనేకులు బాగుపడినారు.

మొదటిభాగము 0-12-0 రెండవభాగము 0-10-0 మూడవభాగము 0-12-0

## —* వరాహపురాణము. *—

ఇది నంది మల్లన్న, ఘంట సింగయ్య యను నిరువురు కవులచే రచియింపఁబడినది. ఈగ్రంథము చదువునపుడు ఆనందాతిరేకముచేఁ బారవశ్యము కలుగును. సులభశైలి. ద్రాక్షాపాకము నవరసబంధురము. వెల రు 1—0—0

వెలసులభము. మిధునానురాగము. ఫలమధికము.

వెల 0—8—0 లు మాత్రమే

మీరు పోస్టుద్వారా పంపఁగోరెదరేని 3 అణా (పోస్టేజికి) ఎక్కువగును. ఇప్పుడు 0-8-0 లకేవచ్చు. మూడణాలు లాభము. సాహసింపుడు

వలయువారు:—ఆర్యపుస్తకాలయము,

రాజమహేంద్రవరము.

# మొదటికూర్పు పీఠిక.

భక్తచింతామణి యనుచిన్నపొత్తమును నే నింతకుఁ బూర్వ మంయి డాఱు సంవత్సరములక్రిందటఁ జేయ వారఁకొని కొన్నిమాసములలో నించుమించుగ నూఱు పద్యములు విరచించి యందు నెనుబదివఱకు నప్పుడప్పుడు హిందూజనసంస్కారిణి యనునొకానొక వార్తాపత్రికయందుఁ బ్రకటితములు గావించితిని. అప్పత్రికయం దాపద్యములు చదివినవారలనేకులు వేర్వేఱు తావులనుండి నాకు వ్రాయుచు వచ్చిన యుత్తరములను బట్టి కొండొక ప్రోత్సాహంబు గలిగి, మొట్టమొదట నూటితోనే గ్రంథసమాప్తిఁ జేసి కొంత కాల మూరకున్నవాఁడనయ్యు, నిటీవల మరలఁ బ్రారంభించి యుత్తరశతముని మఱికొన్ని విశేషాంశములతో వేఱొక నూఱుపద్యములు గూర్చి రెండేండ్ల క్రిందట నీపుస్తకమును ముగించితిని. అప్పటినుండియు నేతత్పుస్తకము సాంగముగాఁ జదువఁగోరి లేఖాముఖమ్మునను సమ్ముఖమ్మునను గూడఁ దఱచుగఁ బ్రశంసించు సుహృద్వరులకుఁ బరమాహ్లాదముగా దీనిని సాధ్యమయినంత శీఘ్రకాలములో నచ్చొత్తింపవలెనని నేను శక్తివంచనలేక ప్రయత్నించితిఁ గాని, యొంటిగా దీనిని బయికి రానించుట కీశ్వరుఁ డెందుచేతనో యిచ్చగింపక యీనడుమ దీనికిఁ దల్లివంటిదని చెప్పనొప్పెడు ప్రబోధచంద్రోదయ మను శాంతరసప్రాయ నాటక మొకటి నాచేత నాంధ్రీకరింపించి యీరెంటిని జంటగా దేశాటనము చేయింపం దలంపుగొనియె. అట్లైన కానిపత్తమునఁ, దోడనే ముద్రితము గాఁగల దనుదృఢనిశ్చయముతో విశ్వప్రయత్నముఁ జేసి 1891 టవ సంవత్సరము నవంబరు నెలలోఁ జెన్నపురియందలి కొండొక సుప్రసిద్ధముద్రాశాలకు మహోత్సాహ్యమునఁ బంపఁబడి యీచిన్నపొత్తము, సాధారణముగా నింతలో ముద్రితమగు నని కల నయిన నేనెప్పుడుఁ దలంచుకోని దగు ప్రబోధచంద్రోదయమునకుఁ గూడ నప్రయత్నముగా నచ్చుపడఁ దగిన కారణము సంఘటిల్లుదాఁక వ్రాఁత ప్రతియందే యక్కడ నడఁగి యుండి, కట్టకడ కానాటకముతో సమకాలమున ముద్రయంత్ర మారో

హించి కృతకృత్యమయి బయలు వెడలుట యెట్లు తటస్థించును? సరిచూడఁ బడుటకయి యేలూరులోని శ్రీమత్త్రిపురసుందరీ ముద్రాశాలనుండి ప్రబోధ చంద్రోదయ నాటకముయొక్కయుఁ జెన్నపురియందలి హిందూచక్రవర్తినీ ముద్రాశాల (Empress of India Press) నుండి యీభక్తచింతామణి యొక్కయు నాద్యంతపత్రములు సమకాలమునందే నాయొద్దకుఁ బ్రేషితము లయి రాఁదటస్థపడినప్పుడే తద్దైవఘటనమునకు నేను మిగుల నాశ్చర్యపడి తన్నుఁగూర్చి ప్రశంసించెడు నీకృతిద్వయమును సర్వేశ్వరుఁ డాశీర్వదించు నని భావించుకొన్నాఁడను.

అస్మద్విరచితము లగు గ్రంథములయం దెల్లనాయుల్లమునకుఁ జల్లఁదనమును సంఘటించినవి యీరెండు పొత్తములే. అయినను భక్తచింతామణి మాత్రము నాహృదయమున కిప్పుడించుక పరితాపము కలిగించుచున్నది. నా వలెనే దీనివలన నభీష్టసిద్ధి వడసి యానందించి దీని నతిశీఘ్రముగ నచ్చుఁ జూడవలెనని ముచ్చటపడిన నాయర్ధాంగలక్ష్మి విజయలక్ష్మి యింతదాఁక జీవించియుండుట సంభవింపదయ్యెను. కాని, ఏతన్మూలమున నీశ్వరానుగ్రహమును సంపాదించుకొన్న [illegible] శాశ్వతానందము కలుగకపోదు.

ఈశ్వరుఁడు తన్నారాధించువారికి నాముష్మిక సౌఖ్యమునుమాత్రమే యనుగ్రహించునుగాని, ఐహికాభిలాషలఁ దీర్పువిషయమునఁ దానెంత మాత్రము దోడ్పడఁడని కొందఱు చెప్పుచున్నారు. నాయనుభవమునకది యెంతమాత్రము సత్యముగాఁ దోఁపదు. సర్వశక్తుఁడు, సర్వకారుణ్యుఁడు సర్వరక్షకుఁడు నగు సర్వేశ్వరుఁడు తన్ను నమ్మికొల్చువారికి న్యాయమయి నంతవఱకు వారడిగిన దేదిగాని ప్రసాదింపక పోఁడని నా దృఢనిశ్చయము. ఇట్టియనుభవమును నాకుఁ గలిగించి దానిని స్థిరపఱిచిన ప్రార్థనలీభక్తచింతామణిలో ననేకము లున్నవి. ఆయాప్రార్థనలకుఁ దటస్థపడి నట్టి యవసరములును, గలిగిన ఫలములును, నామనస్సున నిప్పుడు తెల్లగ స్ఫురించుచున్నను గాని, యవి యన్నియు విస్తరింప బూనుట యనావశ్యకము.

భగవత్పరముగా నేను రచించిన చిన్న చిన్న స్తోత్రములు మఱి రెండు గలవు. అందొకటి పదునయిదు సంవత్సరములకిందట ముద్రణ మొందిన నందనందనశతకము. రెండవది భగవత్కీర్తనలు. ఈరెంటిలో భగవత్కీర్తనలయందే యిప్పటి జనసమాజమున కవ్యాజప్రీతి గలిగియున్నట్లు తద్వ్యాపనమువలనఁ దెలియవచ్చినందున, భాగవతమునందలి గజేంద్రస్తవమును బోలె ఆస్తికులయిన సమస్తజనులకుఁ గూడఁ బఠనీయమగునట్లు దీనిని రచియించినాఁడను. ఈపుస్తకమును గుఱించి నేనే తెలుపవలసిన యంశములు మాత్రము కొన్ని యిచ్చట ముచ్చటించితిని. ఇంక దీని గుణాగుణములకుఁ జదువరులే ప్రమాణము. ఏతద్గ్రంథముద్రాప్రభృతిపరిభృతులయందు నాకు మిగులఁ దోడ్పడిన రివరెండు ఎఫ్. జే. మెక్రిడి దొరగారికి సదా కృతజ్ఞుండ నగుచున్నాను.

వడ్డాది సుబ్బారాయఁడు.

రాజమహేంద్రవరము,

విజయ సం॥ చైత్ర బ॥ ౧౩ శుక్రవారము,

శాలి॥ ౧౩౧౫ సం॥

14-4-1893.

## రెండవకూర్పు! విక్రమోర్వశీయము. చక్కనిఅచ్చు!

ఇది కాళిదాసమహాకవి విరచితమునకుఁ దెలుఁగు. అప్సరసయగు నూర్వశిని రాక్షసుఁడొకరుఁ డపహరించి యంతరిక్షమార్గమునఁ గొనిపోవుచుండఁగా నామెతోడిచెలికత్తెలమొఱ్ఱవిని యాకాశగమనమునఁ బ్రావీణ్యముగల పురూరవచక్రవర్తి యారక్కసు నుక్కడించి యామెను విడిపించినకారణమునఁ బరస్పరానురాగ మంకురించి వారిరువురును వివాహముచేసికొనిరి. ఈవిషయమే బహువిధచమత్కారములు గలుగునట్లుగా రసపోషణముచేసి యైదంకముల నాటకముగాఁ గవి రచియించినాఁడు. శృంగారరసప్రధానమైనట్టి యీనాటకమునందలి భావములు మిక్కిలి పేశలములు. రసగ్రహణశీలాలసుల కిది యవశ్యము పఠనీయము. ఏతన్నాటకమునందలి పద్యములు మచ్చునకిట నొకటి రెండు చూపఁబడుచున్నవి.

దీనివెల రు. 0—8—0 అణాలు మాత్రమే!

తే. గీ. స్కందఃశోభమునఁ జేసి యిందువదన
యంస మంసముతోడ రాపాడఁగానఁ
దలఁప నీభుజ మొక్కటే ధన్య మితర
మైనమే నెల్ల భూమికి నతిభరంబు. తృతీయాంకము.

చ. తొలుకరినీలమేఘ మిది, దుష్టనిశాటుఁడు గాఁడు; దాన ను
జ్జ్వల మగునింద్రచాపమిది, సజ్యము దానవువిల్లు గాదు; కే
వలమును వర్షధార లివి, బాణపరంపర గాదు; పైఁడిగీ
టులఁ దలపించుమించిది, హృదీశ్వరి ఊర్వశిగాదు రూఢిగా, చ. అం.

చ. కొడుకుమొగంబుఁజూచి మదిఁ గుందకయూఱటఁ జెందియుండఁగాఁ
బడఁతుక! నీవియోగ మనివార్యత నిప్పుడ సంభవించెగా!
మిడిమిడి గ్రీష్మతాపము శమింప నవాంబుదవృష్టిఁ గాంచి యొ
ప్పెడుతఱిఁ జెట్టుపైఁ బిడుగు భీకరభంగిని బడ్డకైవడిన్. పం. అం.

శ్రీరస్తు.

# భక్తచింతామణి

## కృత్యాది

శ్రీమద్భానుసహస్రమండలవిభాసీ! సచ్చిదానందమూ
ర్తీ! మాయాపరికల్పితాఖిలజగచ్ఛ్రేణీ! దయాంభోనిధీ!
స్వామీ! నీమహిమంబు లానిగమముల్ వర్ణింప లేకున్నచో,
నే మూఢాత్ముఁడ నే మెఱుంగుదును? దండ్రీ! భక్తచింతామణీ. ౧

మ. వసుధం బేదయొకండు పెన్నిధి లభింపం బొంగి, యవ్వార్త స
ర్వసుహృత్కర్ణరసాయనంబు నొనరింపన్ సంభృతోత్సాహమా
నసుఁడౌ కైవడిఁ, గేవలాజ్ఞమతికిన్ నాకబ్బు నీసేవ, హృ
ద్యసుపద్యంబులఁ జాటుకొందుఁ; బరమాత్మా! భక్తచింతామణీ. ౨

శా. ఆరంభంబుల కెల్ల జీవము మహాత్మా! నీవ కావే? భవ
త్కారుణ్యామృతవృష్టి నొందుఫలముల్ గార్యంబు; లే నీపయిన్
భారం బుంచియు వైచి పౌరుషము యావచ్ఛక్తిఁ గావింతుఁ; బ్రా
పై రక్షింపవె సత్ప్రయత్నములు; దేవా! భక్తచింతామణీ. 3

మ. భయమో, మౌఢ్యమొ, విస్మయంబొ, మఱపో, వాకట్టొ, యేహేతువో
పయికిన్ రా వెదలోనఁ బుట్టుతలఁపుల్ బాహాటమై; యీశ్వరా!
దయసేయంగదె, గాఢనిర్ఝరసదృగ్ధారావాగ్ధాటి, త
త్ప్రియశక్తిన్ వణఁకట్లు వెల్వడ; ననంతా! భక్తచింతామణీ. ౪

## భగవన్మహిమాదివర్ణనము.

—:o:—

శా. ఓనిర్హేతుకజాయమానకరుణా! యో నిర్వికారప్రభూ!
యో నిర్వ్యాజపరోపకారసుకృతీ! యో నిత్య! యో నిర్మలా!
యో నానాంతరయామి! విశ్వసృజ! విశ్వోపాస్య! విశ్వాత్మకా!
జ్ఞానానందమయస్వరూప! వరదా! సద్భక్తచింతామణీ. ౫

వ. ప్రకటత్వద్గుణరాసులం గొనుచుచోఁ, బాథోధివార్బిందువుల్,
సకలక్ష్మాతలరేణువుల్, గగనవక్షత్రంబు, లత్యంతసం
ఖ్యకు నొక్కొంతగ, సల్గకెనఁ బరమాత్మా! చాలునో, చాలవో?
యకలంకాంచదనంతభవ్యగుణధామా! భక్తచింతామణీ. ౬

మ. పదలాలిత్యము, వర్ణగౌరవము, భావవ్యక్తి, సారస్యసం
పద, నానాద్భుతకల్పనల్, గలుగుకావ్యంబొక్కటిం బోలె, ని
న్నెదలో మెచ్చి నుతింపఁజేయుద భవత్సృష్టిప్రపంచంబు? ప్రమొ
క్కెద, యుద్దాడెద, నీపదంబు లనురక్తిన్; భక్తచింతామణీ. ౭

శా. నాడుల్ వాఁగులు; రోమముల్ తృణలతల్; నానాస్థు లశ్మంబు; లీ
జాడన్ నేర్పున సంగ్రహించితివి విశ్వం బెల్ల మా మేనులన్;
జూడన్ నీవు మహాద్భుతక్రియుఁడ; వీచోద్యంబులం గన్న, నిన్
వీడం జాలునె వెఱ్ఱివాఁడయినఁ? దండ్రీ! భక్తచింతామణీ. ౮

మ. ఉదయంబందున మేలుకొల్పి, పగ లెంతో ప్రీతితోఁ బెంచి, రేల్
నిదురం బుచ్చుచుఁ బెక్కుమార్లు జగముల్ నిర్మించి, రక్షించి, యా
పద నొందించుట, నీవినోద మని విస్పష్టంబుగా నిట్లు చా
టెదు గా ప్రత్యహ మెల్లవారలకుఁ; దండ్రీ! భక్తచింతామణీ. ౯

మ. పసుపుల్ వేడుక బొమ్మరిం డ్లిసుకలో బాగొప్ప నిర్మించి, చొ
ప్పడ ముగ్గుల్ పచరించి, యాడుకొని, యాపై నాటగొ ల్లించుఁ గ
ట్టడముల్ పాడొనరించి పోవుగతి, వేడ్కల్ నీకు నీవిశ్వముల్
పాడమం జేసి, భరించి, మాపుటలు నెడ్డున్; భక్తచింతామణీ. ౧౦

మ. గొనముల్ మూఁటిని సంగ్రహించుకొని, బొగ్గుం గారమున్ గంధకం
బును బోలెన్ దగఁ బాళ్లు వేసి, భువనంబుల్ మేటిలంకాపురుల్
గను నిర్మాణముఁ జేసి, పోచ్చి, తుద కెల్లన్ రూపు మాయింతు వే
డ్కను, సృష్టిస్థితినాశకారణుఁడ వౌటన్; భక్తచింతామణీ. ౧౧

మ. ఊర్ణనాభుండు నిజాంగకంబు లెటు లట్టుల్, లోకముల్ నీవు కౌ
శల మొప్పన్ వెలిఁగాత్రు, లోనఁగొను విచ్ఛామాత్ర; నీకుక్షిఁ జీ
వులు పుట్టం బలె నెన్నియో నిముసు బ్రహ్మాండంబు; లాకాశముం
బలె నీ వంతట నిండి యుందు; పరమాత్మా! భక్తచింతామణీ. ౧౨

శా. నీసంకల్పమె సృష్టి; నీవు గనుఁగొంటే రక్ష; నీ వూరకుం
టే సంహారము సూ; మహాత్మ! యటు గాకీభూమి, యీసాగరం
బీసర్వాద్భుతజాతకోటి, యిఁక వేఱేలాగు సర్గంబు గా
నీ, సంరక్షణ గాని సేయఁదర మౌనే? భక్తచింతామణీ. ౧౩

మ. ఎదురం దండముఁ జేతఁ బట్టుక, నిజాధీశుండు చూపట్టినన్,
దుదకున్ సేవకు లెట్టులో యతనికన్నుల్ గప్పి వర్తింతు; రే
మిది, నన్నెన్నఁడుఁ జూడ కుండియును దండీ! విశ్వ మింతైనఁ ద
ప్పదు నీయానతి; యద్భుతావహము; దేవా! భక్తచింతామణీ. ౧౪

మ. నిముసం బైనను విశ్రమింపఁ డొకచో నీరేజమిత్రుండు; సం
ద్రము దా నిండుక తీర మీఱదు; జగత్ప్రాణుండు వీచున్ సదా;
క్షమ సర్వంబు వహించు; నీరదము వర్షంబిచ్చుఁ గాలానుసా
రముగా; నీ వతిచండశాసనుఁడ వౌరా! భక్తచింతామణీ. ౧౫

మ. జగ మన్యోన్యవిరుద్ధవస్తువులతో సంపూర్ణమై యుండియున్
దగవుం, ధర్మముఁ గల్గి వర్ధిలుట కాధారంబు నీవే గదా!
పగ సాధింతు మటంచు దుర్మదమునన్ బాపాత్ముఁ లేఁగినన్,
సిగ పూవాడఁగ నీవు సాధులనుఁ; దండ్రీ! భక్తచింతామణీ. ౧౬

మ. ఫలభారంబున వంగువృక్షము ననుగాపాడంగఁ బో టొగ్గున
ట్లులు, ధర్మప్రతిపాలనైకరతిఁ గీడు ల్మాఁడుపుణ్యాత్మున
ర్మిలి రక్షింతువు నీవ యడ్డపడి; తండ్రీ! ధర్మమే పక్షము
వ్వలనం దోడ్పడ వేచి యుండుదువు గావా? భక్తచింతామణీ. ౧౭

మ. కురియ న్వాసన, గాలి, మబ్బులు, మెఱుంగుల్, గర్జలున్, గూడువై
ఖరి, బాగోగులు రాఁగలట్టితఱిఁ, దత్కార్యానుకూలంబుగా
ధరఁ బ్రోఁ గర్త్యోడు నెక్కడెక్కడనొ నీతంత్రంబునన్; జిత్రమె
వ్వరు నీచిత్తమెఱుంగ రాఫలము! దేవా! భక్తచింతామణీ. ౧౮

శా. నీకుం బ్రేమ సమాన మన్నిటియెడన్; నిక్కంబు సర్వేశ! యీ
లోకంబందు సమస్తజంతువుల కెట్లో నిత్య మాహార మీ
వే కావే దయసేయుచుందువు? తండ్రీ! యట్లు గాకున్న, మం
డూకం బేక్రియ ఱాతిలోఁ బ్రదుకు ఘలిమున్? భక్తచింతామణీ. ౧౯

మ. కరదీపప్రభముందటం బురుగులెక్కల్ వోలె, చుక్కల్, గ్రహా
త్కర, మెవ్వానిపవిత్రసన్నిధిని నాకాశంబున న్వెల్గు న
త్యురుతేజంబున, నట్టి నీనిరుపమజ్యోతిర్మయాకార మం
తరదృష్టిం గను యోగి; యొండ్లతర మౌనా? భక్తచింతామణీ. ౨౦

మ. వెలుఁ గొక్కండ వఖండ మీవె యభవా; వేవెల్గు, రేవెల్గు, చు
క్కలుఁ, గ్రొక్కారుమెఱుంగు, లర్చులు మొదల్గా వెల్గు లెన్నెన్నె నీ
కళలే; యేకము నందుఁ దోఁచెడు ననేకంబుల్ భవన్మాయ; నీ
తెలివిన్ సర్వము నిన్నె కాఁదలఁతు బుద్ధిన్; భక్తచింతామణీ. ౨౧

## భగవత్సేవ.

---

శా. వేదం బంతయు లక్షణం, బఖిల మా విశ్వంబు లక్ష్యంబు గా,
వాదిగ్రంథము నీ వొనర్చితివి సర్వార్థప్రదర్శంబుగా;
నో దేవా! యది లెస్సగాఁ జదువుధన్యుల్, సంశయాపేతులై
మోదం బొందుచు నిన్నుఁ గొల్తు రనిశంబున్; భక్తచింతామణీ. ౨౨

మ. మనుజుల్ భిన్నపదస్థు; లందఱుఁ దా మధ్యాహ్నమం దెవ్విధిన్
గనుపట్టున్ రవి సూటిగాఁ దలఁప నాకాశంబునం దవ్విధిన్,
నిను ధ్యానించెడువారి కెల్ల నెదుటన్ నీరూపు మాపట్టు, నో
యనఘా! హృద్గగనంబునందు; మునివంద్యా! భక్తచింతామణీ. ౨౩

మ. పులకింపం దను వెల్ల జల్లుమని, యుప్పొంగంగ సర్వాంగముల్,
గళమున్ గద్గదికం దగుల్కొన, వడంకం గాలు సేతుల్, ముద
శ్రులు ముత్తెంబులు వోలె రాల, నెదురం జూపట్టుచున్నట్టి, నిన్
గొలువం గల్గుసుఖంబు యోగియె యెఱుంగున్; భక్తచింతామణీ. ౨౪

శా. రారాజున్ నినుఁ గొల్వఁ గౌరవము, భూరాజున్ భజింపంగ నే
లా రా నేరుచు? సార్వభౌములును బాదాక్రాంతులై మానులన్
దా రారాధన సేత ని న్గనరయె కాదా; మేఁకయున్ సింగపుం
గారుణ్యంబునఁ గాన నిర్భయ మగుం గా? భక్తచింతామణీ. ౨౫

మ. జలధిం గాలినడం దరించు, ఘనపాషాణంబు దేలించు, న
జ్జ్వలదగ్నిం గమలాకరాంతరము నోజం జొచ్చి యేతెంచు, ని
శ్చలభక్తిన్ నిను నమ్మి కొల్చునరుఁ; డోసర్వేశ! నీసేవకా
వలికిం దుష్కరమున్న దే యొకటి? దేవా! భక్తచింతామణీ. ౨౬

శా. పాపారణ్యదవానలంబు, శుభకృత్ప్రారంభబీజాంకుర
శ్రీపర్జన్యము, కామరోషముఖవైరిక్ష్మాభృద్గారుడం,
బాపద్ధ్వాంతవిభాకరోదయము, మోక్షానందకందం, బహో!
నీపాదస్మరణంబు జీవులకుఁ; దండ్రీ! భక్తచింతామణీ. ౨౭

మ. తలిదండ్రుల్ భలెఁ దప్పు లోఁ గొనుచు వాత్సల్యంబునం బ్రోతు, సౌ
చ్చెలియుం బోలె సుధామయోక్తులను మానేమం బెఱింగింతు; కే
వలధర్మప్రభుపట్లు నీప్రజలయిష్టంబుల్ దొలంగింతు; ని
న్నెలమిం గొల్వమి మాయభాగ్యదశ గాదే? భక్తచింతామణీ. ౨౮

శా. దేవా! నీ వొనరింతు శిక్ష లని భీతిం జెంది, నీపాదముల్
సేవింపన్ దలపోయుకంటెఁ, గరుణాసింధూ! భవత్ప్రాణిర
క్షావైఖర్య మనుక్షణం బనుభవజ్ఞానంబునం గాంచుఁ, బ్రే
మావిర్భూతిన నిన్నుఁ గొల్చుట పరం బౌ; భక్తచింతామణీ. ౨౯

మ. తనుఁ బోషించెడుతల్లిదండ్రులయెడన్, తన్నేలుభూపాలుపా
లను, దక్షుండగు నొజ్జపట్లఁ, దనకున్ లగ్నంబుసన్మిత్రుపైఁ,
దనతోఁ జొనుపకారికేన, నెన రొందన్ నేర్పఁగా కే ప్రియో
జన మస్మత్పరిచర్య నీకుఁ? బరమేశా! భక్తచింతామణీ. 30

శా. తానంబుల్, తపముల్, జపంబులు, మహాదానంబులున్, దీర్ఘసే
వానిష్ఠానియమాదు లంతగ భవద్ధ్యానంబు రంజింప లే,
వానందాశ్రునిమీలితాక్షుఁ డను, సర్వాంగీణరోమాంచ మా
నీనిశ్చలభక్తి పోలికను; దండ్రీ! భక్తచింతామణీ, 30

సు. పడివేసంగి, నెడారి, బగ్గమను నెండన్, మట్టమధ్యాహ్నము
ప్పు, డుదన్యార్థితుఁ డైనపాంథుఁ డమృతంబున్, నీడయే, గోరకై
పడి, సంసారమునందుఁ దాపముల కోర్వన్ లేనిమర్త్యుండు, నీ
యడుగుల్ దక్క, మ ఱేమి గోరఁడు గదయ్యా? భక్తచింతామణీ. 3౨

శా. ఏనుం గెక్కినవాఁడు కుక్కలకుఁ దా నేరీతిగా జంక క
త్యానందంబున నేగునో, యటు తనూయాతన్, జగన్నాథు ని
న్నే నిక్కంపుసహాయుఁగాఁ గొనినరుం డేయాపదల్ వచ్చినన్
వానిన్ లక్ష్య మొనర్పఁ డించుకయు? దేవా! భక్తచింతామణీ. ౩౩

మ. కవచంబున్ ధరియింప, మేని కది మేలౌ పోను గాకుండు నా
హవమందున్? హృది నిన్నుఁ దాల్చిన, భూమ్యాకాశ తేజఃపయః
పవనోద్భూతచరాచరంబులను నేభంగంబు దేహాత్మ లొం
దవు; నిస్సంశయ మిందు నందుఁ; బరమాత్మా! భక్తచింతామణీ. ౩౪

శా. నాసామర్థ్యము గన్న, నాదెసఁ గనన్, నాయక్కఱల్ గాంచినన్,
నాసంసారము గన్న, నామనసు గన్నన్, నావిధుల్ గాంచినన్,
నీసాంగత్యము, నీసహాయతయుఁ, దండ్రీ! ముఖ్యమం చెంచ న
య్యా? సర్వేశ్వర! నాకు నన్ దెలుపు; దేవా! భక్తచింతామణీ. ౩౫

మ. అయయో! నిన్ను నెఱుంగ కున్నఁ, బరమాత్మా! మాకు ధర్మప్రవృ
త్తి, యధర్మప్రనివృత్తి, కష్టసహనస్థేమాప్తి, యాపన్నివృ
త్తియుఁ, దాపత్రయశాంతి, యభ్యుదయభూతిప్రాప్తి, సత్యానుర
క్తి, యసత్యాతివిరక్తి, ముక్తియును గద్దే? భక్తచింతామణీ ౩౬

మ. నిను నే మిత్త్రునిఁగాఁగఁ జేసికొనినన్, నిక్కంబు, లోకంబులో
నను నాకెవ్వఁడు శత్రు వుండుఁ; డఖిలాంతర్యామి నీవే కదా?
యనఘా! నాకెపు డెందు నీయిచ్ఛను సంప్రాప్తించినన్, భీతి నొం
దను; నీ వెల్లెడఁ దోడ నుందు; పరమాత్మా! భక్తచింతామణీ. ౩౭

మ. ధనికుం డాజ్ఞన్ ఋణవ్యయములన్, దైన్యంబునం బేదయున్,
జను లిట్లందఱు దుఃఖ మెల్లఁ గొనఁగా, సౌఖ్యంబు, నానందమున్
బని లేకిక్కడ, నిన్నె చేరుకొనె; నీపాదంబు లేఁ గొల్తు; వా
నిని జీతంబుగ నాకు నీఁగదవె; తండ్రీ! భక్తచింతామణీ. ౮౩

శా. నీకారుణ్యము నాపయిం గలుగఁబోంటెం, బెద్దకాలంబు నే
నీకు న్నిశ్చలభక్తి సేయవలయున్; నీచిత్తమే వచ్చినన్,
నాకోర్కుల్ నెఱవేర్తు వాక్షణము యత్నం బేమి లేకుండనే;
నీకై జంకను; నాకె నే వెఱతుఁ; దండ్రీ! భక్తచింతామణీ. 3౯

మ. త్వరతో నీవు మదీప్సితార్థము ఫలింపం జేయ లేదంచు నేఁ
బరుసం బాడ నిరాశతోడ; నెద విశ్వాసంబు వీడం; నిరం
తరముం నిన్ ధృతిఁ గొల్చువాఁడ, బ్రభుచిత్తం బెత్తఱి న్వచ్చునో!
కరుణాళుండవు, ధర్మమూర్తి వకలంకా! భక్తచింతామణీ. ౪౦

మ. తరువల్ల్యాదుల వైనపుష్పఫలపత్రంబుల్, నదీతోయముల్,
సరిగా నక్కట కబ్బునయ్య? యవి యోస్వామీ! పరాధీనముల్;
గరిమం భక్తిరసాభిషేచనము నేఁ గావించి, యమ్లానహృ
త్సరసీజార్పణ నీ కొనర్తుఁ; బరమాత్మా! భక్తచింతామణీ. ౪౧

## సానుతాపప్రార్థనము.

మ. జననీగర్భమున న్వసింపఁగ విదేశం బేగి, పెక్కేండ్లకుం
జనుదేఁ, దండ్రిని గాంచుబిడ్డవలె, నీసంబంధముం ముందు నేఁ
గన కీవేళ నెఱింగి, స్నేహభయశంకాయుక్తప్రాశ్చర్యభా
జనమై నిల్చితిఁ; జేరఁ దీసికొనవే, సద్భక్తచింతామణీ. ౪౨

మ. జనకుం డిచ్చినసొమ్ము దుష్క్రియల వెచ్చంబెట్టి, రోగార్తుఁడై,
తనుఁ బ్రోవం బలిమాలుపుత్త్రుగతి, బోనం బెల్ల దోషైకవ
ర్తనలం జొన్పి, మహాపరాధి నయి సంతాపించెదం దీనతన్;
నినుఁ గాపాడెద వోడకుండు మను; తండ్రీ! భక్తచింతామణీ. ౪3

మ. మనుజుండై పశువౌటకంటెఁ బశుజన్మం బెచ్చు, నీ వట్లు దా
నిని బుట్టించితివట్లు చేయవు; హా! నిర్భాగ్యతన్ జ్ఞాన మె
ల్లను వ్యత్యస్తముఁ జేసి నీ విధుల నుల్లంఘించెదన్ నేను; దం
డన కర్హుండను బ్రోవవే నను దయన్; సద్భక్తచింతామణీ. ౪౪

శా. సేవింతున్ భవదీయపాదజలరుట్చింతానుపానంబుతో
దేవా! మందు; ననామయత్వముఁ బ్రసాదింపంగదే మేనికిన్;
ప్రావృణ్మేఘము ప్రాపు గల్గినను, దావం బేచ్చునే వృక్షమున్?
నీ వుండన్ హృది, నాకు వ్యాధిభయ మున్నే? భక్తచింతామణీ. ౪౫

శా. నాతో నిత్యముఁ బథ్యపున్మెతుకులన్ నంజం దొరంకొంటి, వ
య్యో! తండ్రీ! యసమర్థుఁ బేర్మయిది; నే నుల్లాఘుఁడం గానె నీ
చేతోవీథిఁ దలంచినంతనె? ప్రభూ! చేకూర్పవే వడ్రిసో
పేతాన్నంబు ^ వేదనం బిడి కొనన్ వే; భక్తచింతామణీ. ౪౬

శా. స్వాదుల్ చేఁదులు సేర్చి నీ వెదురఁ గుప్పల్ వోయఁ బలు, డ్లందునో
చేఁదుల్ మేము భుజించి, ఘోరరుజలం జే టొందుచున్నాము; నీ
పాదధ్యానసుధారసం బొకటి దప్పన్ వాని కేమందు లే;
దో దేవా! యది గ్రోల్చి కావవె; కృపాళూ! భక్తచింతామణీ. ౪౭

శా. పాముల్ గప్పలఁ బట్టి మ్రింగుగతి మాపాపంబులే వ్యాధులై,
మా మేనుల్ కబళించుచుండ, విడిపింపం జాలి వీక్షించుటల్
మామీఁదన్ నెనరేదియో, పరుల హింసల్ నీవినోదంబులో,
స్వామీ! కావవె, యార్తరక్షుఁడవు గావా? భక్తచింతామణీ. ౪౮

మ. కరముల్ దుర్గ్రహణాదికర్మముల, నాల్కల్ తుచ్ఛదుర్భాషలన్,
చరణంబుల్ చనరానిచోట్లఁ జనుటన్, జక్షుస్స్వగాదీంద్రియా
త్కరమున్ దుర్నయవృత్తులన్, హృదయముల్ క్రౌర్యాదులన్, మైలయౌఁ;
బరిశుద్ధత్వ మొసంగు మాకు నినుఁ గొల్వన్; భక్తచింతామణీ. ౪౯

శా. క్షేత్రస్వామిని జూడకుబ్బి పశువుల్ చేస్వేచ్ఛయంబడ్డట్లు, నా
నేత్రాదీంద్రియముల్ దురాశలను దుర్నీతిం బ్రవర్తించు, వి
శ్వత్రాణుం బరమాణురూపు, నినుఁ గాంచన్ లేఁ; సద్గోపచా
రిత్రా! నన్ జెఱఁబెట్టకే కరుణఁ; దండ్రీ! భక్తచింతామణీ. ౫౦

శా. నానాభంగుల దుర్మదేంద్రియకరీంద్రంబుల్, దురాశావశా
ధీనస్వాంతములై వశంపడక వర్తించున్; సదా త్వత్పదా
లానంబం దనురాగశృంఖలలతోడన్ వాని బంధింప, వి
జ్ఞానాంకూరపరాంకుశం బొసఁగవే; సద్భక్తచింతామణీ ౫౧

మ. కలుషుల్, దామరపూవులున్, మసుఁగులోఁ గన్గొంచు బాలుండు, లోఁ
గలలోఁ దెంచక, వాని కందు దిగి మున్కల్ వేయుచందంబునం,
బలుసంసారమునందు భోగపంక్తుల్ మున్గుచున్నై, మోహవ
ల్లులఁ దొల్గొంటిని; నుద్ధరింపవె కృపాసా! భక్తచింతామణీ. ౫౨

మ. జలధిం బోయెడు నావచందమున సంసారంబునన్ దోఁక్రమా
ఱలమి న్నందునుఁ, గూలుమన్ మరల, సర్వావస్థలందున్ భయం
బలమంగా, నెపుడేమి సూఁడనో యటంచార్తుండనై కొల్తు; వ
త్సలతన్ బారము సేర్పు బాగుగఁ; బరేశా! భక్తచింతామణీ. ౫౩

మ. అనేకన్ ము న్నొకకీడు సేయ; నికఁ జేయం బోవు నా కెన్నఁడున్
గలుపాత్ముండన, నాదుపాపఫలముల్ గాలానుసారంబుగాఁ
గలుగన్ నే భుజియింతు; నైనను భవత్కారుణ్యపూరంబునన్
దొలఁగుం బంకము లన్నియంచు నినుఁ గొల్తున్; భక్తచింతామణీ.

మ. ఇది వేళయ్యది కీడటంచు, మది నూహింపంగ రాకుండుచి
క్కుడశన్, జీఁకటియందు దివ్వె బలెఁ గైకోఁ గల్గెగా నిన్, సుఖా
స్పద మోక్షమార్గము ద్రోఁచు; నేఁచుదురవస్థల్ పంచబంగాళ మౌఁ;
దనమూల్యస్మృతి నిల్పు నా కెపుడనంతా! భక్తచింతామణీ. ౫౫

మ. ఫలపర్ణప్రసవాదులన్ భవదనల్పప్రాభవశిల్పంబుఁ గ
న్నుల నానందజబాష్పముల్ దొరఁగఁ గన్గొన్, దేవ! "మాకొంటెఁ జేఁ
తల నమ్మాఁ బ్రకృతి నిట్టియద్భుతచమత్కారంబు; హా!" యంచు, నెం
జిలి నీకంజలిఁ గూర్తు, నన్ సయిఁప దోషిన్; భక్తచింతామణీ. ౫౬

శా. అజ్ఞానంబున నల్పదుష్కృతము లెన్నైన యుండునో కాని, నీ
యాజ్ఞ న్మీఱి యెఱింగి చేసినవియే హా! లెక్కకున్ మీఱె; స
ర్వజ్ఞా! నామది నిష్ఫలం బొరలుచేవన్ బొక్కెడున్; మామకా
వజ్ఞల్ సైఁపవె; పాపవే వెతల; దేవా! భక్తచింతామణీ. ౫౭

శా. ఎన్నో పాపము లాచరించితిని; న న్నేదారి రక్షించెదో?
నిన్నే తల్లిఁగ, దండ్రిగా, గురువుగా, నిక్కంపుమిత్రంబుగా,
మన్నింతు న్మది, నాయఘంబులు క్షమింపన్ గానివే; యైన, నేఁ
గన్నీ రోడిక గట్టఁ గాళ్ళఁ బడితిం గా; భక్తచింతామణీ. ౫౮

శా. తిత్తుల్ జోపమురంచి యూఁదుకొలిమిన్, దేవేశ! యున్మట్లు, ప
శ్చాత్తాపంబునఁ దప్తమై, యిపుడు నిష్కాలుష్యమై, మెత్తనై,
చిత్తం బున్నది; వెండియుం గఠినమై చేటొందకుండంగ, స
ద్వృత్తిం జేయవె నెయ్యపుంబనుసవేదిన్; భక్తచింతామణీ. ౫౯

శా. పిన్నం గారడివాఁడు పింతగ మహావేణ్వగ్రి మెక్కించులా
గెన్నన్ మానవజన్మ ముత్తమము న న్నెత్తించి తీ వజ్ఞ; న
న్నన్నా! హానికరంబు సుమ్మది; మహాత్మా! కాచి యెట్లుండెదో?
నిన్నే నమ్మిక యున్నవాఁడఁ జుమి; తండ్రీ! భక్తచింతామణీ. ౬౦

శా. పాపాత్ముండను; బాపసంభవుఁడ; నేఁ బాపంబులే సల్పుదున్;
బాపిన్; బావన! పావనాత్మ! నను నిష్పాపుం బొనర్పంగదే?
నీపాదంబులె దిక్కు గాని యిఁకఁ దండ్రీ! నాకు నేదిక్కు లే;
దాపద్బాంధవ! కావుకావు నను; దేవా! భక్తచింతామణీ. ౬౧

శా. కించిజ్జ్ఞత్వము మేలు కీడనుచునుం, గీడెంతో మేలంచుఁ, దోఁ
పించుం; గావున మాకు నేర్పులు మకో వేఁ గిష్టముం గష్ట; మీ
వెంచన్ సర్వవిదుండవుం, హితుఁడ; వేయేయక్కఱల్ మాకుఁ బ్రా
ప్తించుం దీర్పవె వాని నెల్లను; కృపాబ్ధీ! భక్తచింతామణీ. ౬౨

శా. ఏవో వచ్చియు రాని తొక్కులను లట్టిట్టంచుఁ బోర్పెట్టఁ, ద
ద్భావం బారసి తల్లిదండ్రులు స్వసంతానంబు నూరార్పరే?
నావాక్యంబు లపూర్ణభావము లసందర్భార్థబంధంబు; లో
దేవా! యుల్ల మెఱింగి కావు శరణార్థిన్; భక్తచింతామణీ. ౬౩

మ. ఫలవృక్షంబులఁ బండ్లుఁ, బువ్వములు పువ్వదుచ్ఛటన్, బైరులన్
బలుధాన్యంబులు గల్గ కుండినను, దద్భావంబు శూన్యంబ కా;
యిలలో నన్ను నవంధ్యుఁ జేయఁగదవే యీశా! భవద్దృష్టికిన్
జెలువై యొప్పగుసత్ఫలం బొసఁగి; తండ్రీ! భక్తచింతామణీ. ౬౪

మ. ధనముల్, ధాన్యము, లిండ్లు, వాకిళులు, గాంతల్, సంతతుల్, వస్త్రవా
హనముల్, దోఁటలు, దొడ్లు, భూములు, సమస్తైశ్వర్యముల్ గూడ నీ
యనుకూలత్వము లేనియప్పుడు మహానర్థంబులున్, దుఃఖవ
ర్ధనముల్; గాన నొసంగు దీవన; లనంతా! భక్తచింతామణీ. ౬౫

మ. ఇది మే లియ్యది కీడటంచు, మది నూహింపంగ రాకుంకుచి
క్కుదశన్, జీకటియందు దివ్వె బలెఁ గైకోఁ గల్గినా నిన్, సుఖా
స్పద మామార్గము దోఁచు; నేఁచుదురవస్థల్ పంచబంగాళ మౌఁ;
దదమూల్యస్మృతి నిల్పు నా కెపు; డనంతా! భక్తచింతామణీ. ౬౬

శా. దూరస్థంబు నగాగ్రసంస్థున కెటు ల్దోఁచు న్సమీపస్థమ,
ట్లారీతిన్, గతమాగతంబుఁ బ్రకృతం బట్లౌఁ గన నీకు; నో
నీరేజాప్తహిమాంశునేత్రయుగళా! నేఁ గూపకూర్మంబ; నా
నేరంబుల్ క్షమియింపు; గోడుడుపు; తండ్రీ! భక్తచింతామణీ. ౬౭

ఉ. తలిదండ్రుల్, గురువుల్, సహోదరులుఁ, గాంతాసంతతుల్, బంధువుల్,
చెలు, లర్థుల్, పరమోపకారు, లతిథుల్, శిష్యుల్, ప్రభుల్, భృత్యు, లా
ర్తులు, దీనుల్, వికలాంగు లిం దెవరి కేరూపంబునన్ జూడఁగా
వలె, న న్నట్టులు దిద్దు వారియెడ; దేవా! భక్తచింతామణీ. ౧౮

శా. శారీరావయవంబులుం బలెఁ, బృథక్సామర్థ్యసావ్యోన్యవి
స్తారాపేక్షమిథస్సహాయములు గా, సర్వేశ! నిర్మించి తీ
వౌరా! స్థావరజంగమాత్మక సమస్తాజాండముల్; మ మ్మేటుల్
చేరెన్ స్వార్థపరత్వ? మింప కది తండ్రీ! భక్తచింతామణీ. ౧౯

మ. వనమం దాకులు గాలిచేత బలె, విశ్వంబందు జంతూత్కరం
బనఘా! మృత్యువుచేత రాల్పఁబడి, మన్నై పోయెడున్; మోక్షసా
ధన మీ మేను వృథా నశించు నని సంతాపించెదన్; వేగ మీ
తను వెత్తించిన మే లొసంగు; పరమాత్మా! భక్తచింతామణీ. ౨౦

శా. పగ్గాలం బలె నాసల న్విషయముల్ బంధించి త న్నీడ్వఁగా,
సిగ్గింతైనను లేక, సంతసిలు నాచిత్తంబు; తద్బంధముల్
నుగ్గై నిత్యసుఖంబుఁ బొందు తెరువున్ జూడంగ లే కున్న; దీ
యొగ్గు న్మాన్పి, తిన్నఁజేయు మది; తండ్రీ! భక్తచింతామణీ. ౨౧

మ. "కడి యన్నం గబళింప నోరు దెఱచున్; గర్భం బనన్ మూయు," న
న్నడి సత్యంబు; సుఖంబు లాసపడెదున్; యుక్తక్రియల్ గిట్టు; ఏ
చెఱుచిత్తంబును దియ్యనీటివడికిం జేఁపం బలెన్, నీదుక
ట్టడ కిష్టంపడఁ జేయవే దయ నఖండా! భక్తచింతామణీ. ౨౨

మ. అనఘా! నీవెఱ పన్నసేతువు, దృఢంబై చుట్టినంగాక, నా
మన సన్ చంచలవారిపూర మిఁక నెమ్మె నీచమార్గంబులన్
జనకుండున్? బరమాత్మ! యిప్పు డెట దుష్కార్యంబు సేఁ జేయఁగో
రిన, నీ విప్పుడ తోఁచి మాన్పు మది; తండ్రీ! భక్తచింతామణీ. ౨౩

శా. నా యందొప్పులుఁ దప్పులుం గలుగు నిన్నేఁ బట్టి; కాఁబట్టి న
న్నే యంశంబున కే నొరుల్ వొగడ, నిన్నే యెంచు మోదింతు; వ
ల్లే యేరేఁ దగడంగ నన్నుఁ నను, మాయింపంగ నాతప్పు, ని
ర్మాయయయ్యా! బతిమాలుకొందుఁ; బరమాత్మా! భక్తచింతామణీ. ౨౪

మ. పదిలంబై యఱుతన్ దనర్చుసరముల్, బల్పోటులన్ విస్మృతిన్
విడకం బూనివవానిచందమున, నే విజ్ఞానహీనుండనై,
హృదయాంభోజమునందుఁ దేజరిలు నిన్నెందెందో భావింతు; నె
మ్మది నిం జూడఁగ జ్ఞానలోచనము నిమ్మా; భక్తచింతామణీ. ౨౫

శా. ప్రాణాపాయమునందు వీడుదురు భార్యాపుత్రమిత్రాదులన్;
బ్రాణత్యాగమునప్పుడున్ విడువ వాపద్బాంధవా! నీవు; నా
ప్రాణం బస్థిర; మంత్యవేళ నను నర్థింతున్, భవద్ధ్యానపా
రీణస్వాంతు నొనర్పు; మోయఘవిదారీ! భక్తచింతామణీ. ౨౬

మ. గెలిపింపంగదె ధర్మ మెల్లపుడు; రక్షింపంగదే దీనులన్;
గొలిపింపంగదె నీపదాంబుజములన్; గుయ్యాలకింపంగదే;
తలఁపింపంగదె నీదుపేరిమ; మహాఘంబుల్ క్షమింపంగదే;
వెఃపింపంగదె నిన్నజసిరి మెద? దేవా! భక్తచింతామణీ. ౨౭

శా. ధర్మాత్ముఖ్యం ప్రఁబునాదిమీఁదఁ గద ధాతా! సర్వలోకంబులన్
నిర్మాణం బొనరించి నాఁడవు; సహింతే మూలబంధం బయో
దుర్మానుల్ చెడఁ గొప్పుచుండఁ గని తద్దోషంబు, బ్రహ్మాండముల్
నిర్మాలక్షితిజంబు లౌఁ గదవె తండ్రీ! భక్తచింతామణీ. ౨౮

## భగవదుపకారస్మృతి.

---

శా. ప్రాలేయాచలతుంగశృంగములపై భాగంబునందుండి యీ
భూలోకంబున దూఁకు నాకఝురిఁ దుంపు ల్గొన్ని సంధిల్లెనో,
యాలెక్కన్ సరిదేల్చు మేటిగణకుం డర్హుండొ, కాకేఁ డికన్
జాలుం దేవ! భవత్కృతోపకృతు లెంచన్? భక్తచింతామణీ ౨౯

శా. ఎన్నో తప్పెను బ్రాణగొడ్డములు నా దేయత్నమున్ లేకయే;
చెన్నంటుల్ చెఱుపం దలంచిన, లభించెన్ మేలు లెన్నేని; నీ
కన్న న్నీవనికిం గారణం బెవరు పైగాఁ? బిల్లలం దల్లిలా
గెన్నం డేమఱ; వెట్లు ని న్మఱతుఁ? దండ్రీ! భక్తచింతామణీ. ౩౦

శా. అన్నంబం దుదకంబునందు, గృహశయ్యాయానపీఠంబులం
దు, న్నానావిధలీలలం, దఖిలసౌఖ్యంబు న్మృత్యువే తోఁచు; నో
యన్నా! మాకు నిమేషమున్ బ్రదుక శక్యంబే స్వశక్తిన్ భువిన్?
న న్నీవే బ్రతికింతు రేపగ లనంతా! భక్తచింతామణీ. ౩౧

మ. ములుతోడన్ ములు పుచ్చునట్లు; కరుణాంభోరాశి! నాకీడులం
బలుమాఱీవు దొలంచినాఁడవు మహాపత్తుల్ ప్రయోగించి; నేఁ
దెలియన్ లే దుపకార మప్పటిమహార్తిన్ దూఁటితిన్ ని; న్నయో!
తులువన్, సైఁపవె నన్ను దీనజనబంధూ! భక్తచింతామణీ. ౩౨

శా. స్పందంబుల్ మొదలౌ నిమిత్తములచే, స్వప్నాగలన్, సన్నగా
ముందే నాకు భవిష్యదర్థములచొప్పుం దెల్పు; దట్లౌట ని
ర్బంధుల్ రాఁగలవన్న, ని న్మెలఁకువన్ బ్రార్థించి, నీచాటునన్
జెందుదున్ వానికిఁ గానరాక; పరమాత్మా! భక్తచింతాణీ. ౩౩

శా. ఆపత్సింధువునం దగాధమగుచో నట్టిట్టు నేఁ గొట్టుకోం,
చేపట్టుం గన కూపి రాడక భయాధీనుండనై, యార్తర
క్షాపారీణ! కృపానిధీ! యభయహస్తం బీవె దేవా! యనన్,
నాపై నెప్పు గదల్పవే దిగులు డిందన్? భక్తచింతామణీ. ౮౪

శా. ఏ డేండ్లప్పుడు నాదుతండ్రి, పదొకొం డేండ్లప్డు నాతల్లి, నై
దోడు, న్ననున్నను, నీపదాబ్జములపై దుఃఖించుమన్ వైచిపో,
నాఁడారంభము, తండ్రి, తల్లి, గురువున్, దైవంబునై, మాకు నే
కీడు న్మూఁడక యుండఁ బ్రోతు వనురక్తిన్; భక్తచింతామణీ. ౮౫

మ. పరసిద్ధాంజన మిచ్చి యంధతను మాన్పన్, వెజ్జు సేవింపఁ ద
త్పరతన్ మానవుఁ; డత్తు లాదిగను సర్వం బిచ్చి రక్షించునిన్
స్మరియింపం, డకటా! కృతఘ్నతను; యుష్మజ్జ్ఞానభానుప్రభన్
విరియింపంగదె మాతమోభరము; తండ్రీ! భక్తచింతామణీ. ౮౬

మ. నిముసం బేమఱినన్ సమస్తజగముల్ నిర్మూలమౌఁ గావఁ బ్రి
వ్మ్రమ! నీకెప్పలు వాల్ప వెప్పుడును; నీకన్యంబు నేదిక్కుఁ గా
వమి, నీభక్తులవిన్నపంబు లెవి యైనం బ్రేమ నాలించి నే
మమె చేకూర్తువు; నిన్నె గొల్చెద మహాత్మా! భక్తచింతామణీ. ౮౭

మ. నిదురం గల్పన చేసి, దానివలనన్ దేహంబు, డెలిదంబుఁ, బ్రి
త్యుదయంబున్ సరిక్రొత్త సల్పెదుఁగతిన్, దుఃఖాదులన్ సర్వదా
మది, మై, చీఁకక యుండ, మాకు మఱి పన్మందున్ బ్రసాదించి; తి
ల్లెది నీసృష్టి, జగద్ధితార్థ మది తండ్రీ! భక్తచింతామణీ. ౮౮

మ. "అడుగ న్మానినఁ బెట్ట దమ్మ" యనుసామ్యం బారయన్, నీకు మా
యెడలం గల్గిన ప్రేమకు న్మిగులఁ దండ్రీ! యద్భుతం బయ్యెడున్;
బుడమిన్ మే ముదయంబు గాకమును పే, భూతేశ! కల్పింపవే,
కుడువం, గట్టఁ, దొడవ్, సమస్తమును మాకున్? భక్తచింతామణీ. ౮౯

మ॥ అయయరో! మేమతిమూర్ఖచిత్తులము గామ? కన్న, గాల్, గూడు,గు
డ్డయు, లే కార్తిని బొందువాండ్రఁ బలుగుండ్రం గాంచుచున్,మాకు న
ట్టియవస్థల్ దొలఁగించునీదయకుఁ దుష్టిం బొంద, కల్యాళి నె
న్నియొ వాంఛింతు; మ నెల్ల నేమిటికిఁ? దండ్రీ! భక్తచింతామణీ. ౯౦

---

## ఉదయప్రార్థనము.

---

మ॥ అవివేకాంధ తమోనిరాకరణదివ్యజ్ఞానచక్షుఃప్రదా!
భవరోగార్త మహాభిషగ్వర! జగద్బాహ్యాంతరవ్యాపకా!
రవికోటిప్రతిమాన! నైగమశిరోరత్నాయితాంఘ్రిద్వయా!
భువనాధార! పురాణపూరుష! స్వయంభూ! భక్తచింతామణీ॥ ౧౯

శా॥ చైతన్యార్క మరీచిగుచ్ఛశిఖలన్, సమ్మార్జితం బయ్యెడున్
జేతోవ్యోమతమఃపరాగము; నిసి స్లీనంబు మద్వృత్త్యాళి
వ్రాతం బక్షిసరోజకుట్మలదళాగ్రంబుల్ గదల్పెన్; మహా
కాశండంబున కత్తుపక్షు లెగయున్; సద్భక్తచింతామణీ. ౯౩

మ॥ అవనిం బాఁతిన టెంక నాశనము, సూక్ష్మాంకూరమున్, మొక్కయున్,
చివురుల్, కొమ్మలు, నాకులుం, బువులుఁ,బిందెల్,గాయలుం,బండ్లు, న
ద్భుత మావృక్షము నైంద్రజాలికువలెం బన్నిద్ర మేల్కొల్పి, లే
యవరూఢం బగునైశ్వర్యముం దెలుపు; దీశా! భక్తచింతామణీ॥ ౯౩

మ॥ జనసంచారము పూర్తిగా నడఁగి, నిశ్శబ్దంబుగా నున్న ప
త్తనమున్ యామికుపోలికన్, విషయసంతానంబు గాఢప్రసు
ప్తిని లీనం బగురాత్రి యెల్ల, జడ మాదేహంబు జాగ్రత్తతో
నసపాయంబుగఁ గాచినాఁడవుగదయ్యా! భక్తచింతామణీ॥ ౯౪

మ॥ చనుఁబాల్ద్రావిలిచి, తొట్లలో నునిచి, పజ్జ న్నిల్చి జోకొట్టుచున్,
కను మాయం, గను గల్గి తల్లి, నిసువుం గాపాడుచుండాన, భో
జనముం, దల్ప మనుగ్రహించి, పవనస్పర్శంబునన్ నిద్రపు
చ్చి, నిసిం గావలి గావె మాకు? గుణరాశీ! భక్తచింతామణీ॥ ౯౫

మ॥ మును నే భ్రూణము నౌచు, మాతృజఠరంబుం జొచ్చి యున్నట్లు, న
య్యును రేయెల్లను నిద్ర నుండి, యుదయం బైనట్లు మేల్కాంటి; నా
కనులం బాపజగంబుఁ గన్గొనక మున్, గన్గొందు మే లొందఁ, బా
వనముల్ తావక పాదపద్మములు; దేవా! భక్తచింతామణీ॥ ౯౬

మ॥ తరుశాఖం గుసుమఃబులుం బలె, భవత్కారుణ్యమూలంబునన్,
వరదా! మద్రసనం జనించినలసద్వాక్యంబులన్, నీ పదాం
బురుహద్వంద్వము విశ్వరూప! యిదె నేఁ బూజింతు నీవేరువన్;
బరిపాలింపవె పాపముల్ వొరయకుండన్; భక్తచింతామణీ॥ ౯౭

శా॥ గూటం బిమ్ముకకందు వెల్లవు డనుఁగుం దల్లి ధ్యానించుచున్,
దోటి న్విచ్చు నదేమి తెచ్చిననుఁ, సంతోషంబు, విశ్వాసమున్,
బాటిల్లంగనుఁ, నట్లు నీయెడల మద్భావంబు గావింప, ని
ష్కాటిల్యాత్మతిఁ గొల్తు నిన్నుదయ; మీశా! భక్తచింతామణీ॥ ౯౮

మ. ఎరకుం బిల్లలఁ దల్లికోడివలె, మ మ్మెందేఁ బగ ల్రిప్పు దీ
శ్వర; మే లోర్వక మాయగ్రద్ధ యెపుఁబాపం జూచెడి న్మమ్మఁ; ద
త్ఖరపాదాహతి సోఁక కుండ, నను రెక్కల్ గప్పి కాపాడు, నీ
చరణద్వంద్వము నాశ్రయింతును సదా; సద్భక్తచింతామణీ॥ ౯౯

మ॥ తెలవారెన్; గను మూడఁగల్గె; నయినన్, దేవా! జగం బంతటన్
జలవచ్ఛన్ననభఃకుహూరజని నేచందం బటుల్ మందువె
న్నల నే మున్నది గాన రాదు; నను నంధప్రాయుఁ, భద్రంబుగా
మెలఁగింపంగద సాయమై యెప్పుడు; సామీ! భక్తచింతామణీ॥ ౧౦౦

---

## సాయంప్రార్థనము.

---

శా॥ భావాతీత! భవాబ్ధిపోత! కరుణాపారీణ! దీనావనా!
సేవాప్రీత! పరాత్పరా! శుభకరా! చిద్రూప! సర్వేశ్వరా!
దేవా! నిత్య! నిరామయా! నిరుపమా! దివ్యాద్భుతప్రాభవా!
జీవాధార! ముముక్షుహృత్కమలనివాసీ! భక్తచింతామణీ. ౧౦౦

మ॥ కొఱకుల్మాని కులాయకూలములఁ బుల్గుల్ లోవ్రాలె, మాపాపముల్
దొలఁపిం జేసిక, నీయనుగ్రహముకల్మిం జేరుకొన్నార మి
త్తఱి మాగీములు; నేఁటిమానవడతలం దప్పొప్ప లేమున్న వో,
యొఱుకే నీ; కపరాధముల్ సయిఁపు; తండ్రీ! భక్తచింతామణీ॥ ౧౦౨

మ॥ మునిమా పాటలు మాని, బిడ్డఁడు గృహంబుం జేర, మై నిండ నం
టిన పెంధూళికిఁ దల్లి యేసపడి, వానిం బోరుకాడింపదే?
దిన మెల్లం గలుషంబులే సలిపితిం; దేవా! మహాపాతకిన్;
నను ధౌతాత్మునిఁ జేయవే కనికరానన్; భక్తచింతామణీ॥ ౧౦౩

మ॥ ఎదురన్ ఘాతపిశాచముల్ నిలుచునట్లే, ఘోరదుష్కృత్యముల్
హృదయాదర్శమునందు బింబితములై, యూరేయి నాకంటికిన్
నిదురం బాపెడు నంచు బెగ్గిలుదు, నే నీనామమంత్రంబు ముం
దిడ యుచ్చాటనకై జపించెదను; దండ్రీ! భక్తచింతామణీ॥ ౧౦౪

మ॥ ఉదయం బాది, హత్తరోపకృతులెన్నో చేసితీ ఈశ్వరా!
పద మైనం గదలింప శక్తులమె దేవా! నీ వుపేక్షించినన్?
సదయా! కంటికి ఱెప్పలాగను నిమేషం బీవు తోడ్పాటచే,
సుదినం బయ్యెను నేఁడు; గైకొను నమస్సుల్? భక్తచింతామణీ. ౧౦౫

శా॥ పొల్లుం దంచినటుల్, మదీయకరణంబుల్ స్వస్వశక్తిన్, దినం
బెల్లం జూపెను నీరసక్రియలయం; దీశా! వృథా గాసిలెన్;
దల్లోపంబులు సైఁచి, భద్రసుఖనిద్రం జేర్చి రక్షింపవే,
యుల్లం బిప్పుడు వేఁడెదన్ నినుఁ; గృపాళూ! భక్తచింతామణీ. ౧౦౬

మ॥ ఇను వస్త్రాద్రికిఁ బంచి, చీఁకటిని పై లెక్కించి, తమ్మిన్ మొగి
డ్చినలా, గినిసి తెల్విఁ దోలి, నిదురం జేపట్టి రప్పించి, నా
కనుల న్మూయును; నీకుఁ గాలవికృతుల్ గా వెన్నఁడుం; గాన, ప్రే
మను గాపాడవె నన్ను రేయి; పరమాత్మ! భక్తచింతామణీ॥ ౧౦౭

మ॥ వెలుఁగున్, జీఁకఁటి, నీకు నొక్కటియ నూవే; పిల్లికే చీఁకటిన్
దెలియం జాలినకన్ను లిచ్చితివి; తండ్రీ! నీకు లేకుండునే;
వలు పైనం గనవచ్చుఁ జీఁకటిని, గొండ న్మించి; నీకంటికిన్
గలదే మాటు? మనంబె మూచెదు గదన్నా? భక్తచింతామణీ॥ ౧౦౮

మ॥ పరదేశంబున కేగుచున్, జనుఁడు యావద్వస్తుసామగ్రియున్,
బరమస్నేహితుచేతి కిచ్చి చను విశ్వాసంబుచే; నట్లు ని
ద్దుర వో నుండిన నేను, నా తెలివియున్, స్థూలంబు, సూక్ష్మంబు, నీ
కరమం దుంచితిఁ; జింత లేదు మది కింకన్; భక్తచింతామణీ॥ ౧౦౯

మ॥ తెలివి న్వేనిని వాడుకొ న్మనుచుఁ బ్రీతి న్నీవు నాకిచ్చు వ
స్తుల, నే నిద్దుర వోవుచు న్మరల నిచ్చో నీకు నర్పించితిన్;
కొల హా చ్చైనవి పాడు చేసి తని వాని న్నీవె కైకొందొ? వ
త్సలతన్ వెండియు బాగుఁజేసి యిడవో; సద్భక్తచింతామణీ॥ ౧౧౦

మ॥ బడలె న్మేను; నఖిలేంద్రియంబు లలసెన్; బ్రాణంబు లాయాసముం
బడెఁ; గొండంతలు బర్వులై నిలక జెప్పల్ వాలెదున్; రేణువుల్
పడిన ట్లేఁ గనఁలున్; జగంబు మఱతున్ స్వాంతంబు; వాకల్ తడం
బడెదున్; బూనెదు నిద్రన్; శరణు దేవా! భక్తచింతామణీ॥ ౧౧౧

## ఆశీస్సు.

మ॥ "ఫలవృక్షంబులఁ బండ్లు, బుష్పము" లటన్ పద్యంపుమత్ప్రార్థనన్,
ఫలియింపించితి నీశతం బిటు రచింపం బద్యముల్; గాన నా
పలుకు న్నే నెఱవేర్ప బిడ్డ కిడుదుం బ్రహ్లాదనామంబు; వ
ర్ధిలు నీచే నతఁ డెల్లశ్రేయములఁ; దండ్రీ! భక్తచింతామణీ॥ ౧౧౨

మ॥ ఉసు ఱుండంగ నొనర్చుకోవలెఁ గదా, యుష్మత్ప్రసేవన్ నరుం
డసమర్థుండ; మహాకృతుల్ సలుపలే; నాచంద్రతారార్క మ
ల్లసిలున్; నీ శతకామరప్రసవమాలన్ గాన్క గావించెదన్;
వసురాయగ్రథితార్పితంబు గొను; దేవా! భక్తచింతామణీ॥ ౧౧౩

---

శ్రీరస్తు.

# భ క్త చిం తా మ ణి

## ఉత్తరశతకము.

---

### ఇష్టదేవతాప్రశంసనాదికము.

---

శా॥ శ్రీవిశ్వోద్గతిహేతువై, నిరవధిప్రేమంబునన్, శీతల
త్వావిర్భూతి జలంబులందు బలె, నౌష్ణ్యావాప్తి వహ్నిం బలెన్,
గావించెన్ సుఖ మెల్లజంతువులకున్ స్వాభావికం బెవ్వఁడో,
యావేల్పు న్నిను సన్నుతింతుఁ; బరమాత్మా! భక్తచింతామణీ॥ ౧

శా॥ ఛందోవ్యాకరణాదిలక్షణవిశేషజ్ఞానలేశంబు నా
యందుం గల్గకమున్న, చిన్నతనమం దల్లించి పద్యంబు ల
స్పందపేర్మిమను, వెండి నేఁ డుపనిషత్సత్సంప్రదాయాదులన్
మందున్ న న్బలికింతు నిన్గుఱిచి వింతల్; భక్తచింతామణీ॥ ౨

శా॥ నాలో నాకె మహాద్భుతం బగు జగన్నాథా! త్వదీయక్రియల్;
నేల న్నూతనసూక్ష్మబీజమువలెన్, నీవూహ నాయందు నుం;
తేలా గొందిముం దెఱుంగనది; యట్టే నీకృపం బద్ధమై
వ్రాలుం జక్కనిపూలమొక్కవలె; దేవా! భక్తచింతామణీ॥ ౩

మ॥ జనకుం డీప్సితవస్తువుం గొని హస్తంబం, దిదో చెప్పి, యి
ట్లని వ న్వేఁడిన నీ కొసంగుదును దాయం బం చ దన్పించు బి
డ్డనిచేఁ; నట్లు వరా లిడం దలఁచి, మాటలాడ్రినినా కేదో యూ
హానుదోఁపిం; దడిగించుకొందు; పరమాత్మా! భక్తచింతామణీ. ౪

---

## ఈశ్వరస్తవము.

మ॥ ఒకట న్వేఱొకఁ డిట్లు పెక్కుమిడి, పై కొక్కండు గప్పట్టుచి
త్రకరండం బెదఁ దోఁచు, రోదసి, నిశాంతంబున్, శరీరంబు, నం
దొకసూక్ష్మంబును గారణం బరయ; నోహో సృష్టి! యన్నింట నుం
డుకదా లో వెలిసాక్షివై; సుజనబంధూ! భక్తచింతామణీ. ౫

శా॥ వ్యోమంబున్ గ్రహతారకావళి, నిలం బుష్పాళిఁ, గై సేసి మూన్,
స్వామీ! నీవు కృపాప్రవేశ మిట చేసాఁ, డైతివో రోదసిన్,
నీమాహాత్మ్య మహో! యలం క్రియ యటే నేఁడున్ గనన్ వచ్చుఁ; దద్వ
ద్ధామం బారయ నిత్యశోభన; మనంతా! భక్తచింతామణీ. ౬

మ॥ తనమూలేఁగలకాళ్ళకుం దగిలి బందం బయ్యేడుం గాని, గూఁ
టను నెందుం జరలాడుచెల్దిమెయి కఁటం గాన; మట్టీవాన
ల్పినయీలోకము నీకుఁ బాఁక దెపుడుం; గ్రీడింతు వీ విందు; విం
త! నమంబోఁటికిఁ గాలిబ్బొండ; పరమాత్మా! భక్తచింతామణీ. ౭

శా॥ వేలున్, లక్షలుఁ, గో, ట్లసంఖ్యములు, నబ్ధిన్ వర్షధారాళులై,
ట్లాలా గెందుఁ బదంశముల్ గనుకఁ దాదాత్మ్యంబు దా మెందునో
శాలం బైనపు డాత్మ, లాపరము శేఁ గాంతున్, జగద్యంత్రమున్
లీలం ద్రిప్పెడుకీలుకాని నినుఁ; దండ్రీ! భక్తచింతామణీ॥ ౮

శా. ఏయీశుం డెఱఁగన్నెరానులను వె స్నీనెన్, మహాశిల్పులున్
జేయన్ లేనిమెఱుంగుగూండ్లు క్రిమిచేఁ జేయించి, యందుండి రెం
తో యందం బగునాకుఁజిల్కలను బాఁదుర్భావ మెంచించునో,
యాయత్యద్భుతశక్తి వివేకఁ; దేవా! భక్తచింతామణీ॥ ౯

మ॥ ఎవ రత్యద్భుత మీ మొనర్చినను, దా మెంతేని యుద్గ్రంథముల్
కవనం బల్లిన, వ్యాఖ్య చేసినను, సంగ్రామపరిసంగరంబులం
దవరిం గెల్చిన, విస్ఫురత్ప్రతిమ లెన్నేఁ జూపినన్, లోకమం
దవి యన్నింటికి నీవె శిక్షకుఁడ; వీశా! భక్తచింతామణీ! ౧౦

మ॥ మొయిలుంజందురిఁడుఁజుక్కలుం డొకటిపైఁ బోల్చంగ దుండవ్వగా;
వయినం జూపఱ కన్ని యొక్కెడన యున్నట్లన్పి గన్పట్టు; బ్రి
హ్మయు, విష్ణుండును, రుద్రుఁ డీవు సమలా యత్యున్నతస్థంప ప
వ్యయ! నీ వందఱకు న్నియంతవుగదయ్యా; భక్తచింతామణీ॥ ౧౧

మ॥ జగముం జూచిన, దేహముం గనిన, దేజస్స్థాన మూర్ధ్యంబ; యు
ట్లగుటం జుక్కలు దేవదేవ! భవదీయాస్థానసింహాసన
స్థగితప్రోజ్జ్వలవజ్రపంక్తు లని నే శంకింతు సర్వోన్నతం
బుగ నీ వుంటను గాక వెల్గ నఖిలంబుల్ ? భక్తచింతామణీ॥ ౧౨

మ॥ విరళంబుల్ హరిచందనద్రుమము లీపృథ్విం; దృణంబెల్లచో;
నరు దెంతో కనకంబు; చౌకినుము; మణ్యశ్మంబు లిట్లేగదా!
పరిశీలింపఁ బ్రయోజనానుసరణిం దృత్సృష్టి దీపించు; న
బ్బర మీ వెంతటిబుద్ధిశాలివో! స్వయంభూ! భక్తచింతామణీ॥ ౧౩

శా. రాకాశారదచంద్రచంద్రిక, మహోగ్రగ్రీష్మమధ్యాహ్నదు
ర్లోకాదిత్యసుదుస్సహాతపముఁ, గారుణ్యపరితాపంబు లే
లోకారాధ్యన, కామహాప్రభుని నాలో నిన్ను ధ్యానింతు, మో
క్షైకావాప్తికిఁ, బాపశాంతికిని; దేవా! భక్తచింతామణీ. ౧౪

మ॥ జ్వలనజ్వాలలకన్న, మృత్యుముఖదంష్ట్రాశ్రేణికన్నన్, విశ్వం
ఖలకల్పాంతపయోధరస్ఖలితనిర్ఘాతాళికన్నన్, మహా
జలరాశ్యుత్థితబాడబానలశిఖాజాలంబుకన్నన్, భయ
స్థలముల్ నీబొమముల్లు గావె? పరమాత్మా! భక్తచింతామణీ॥ ౧౫

మ॥ దానంబందు దధీచిఖేచరశిబుల్; తారేశకానీనసం
తానాంభోధరకామధేనువులుఁ, జింతారత్నమున్, ముఖ్యముల్;
నే నం దొక్కటి నిన్నుఁ బోల్చితిని; దండ్రీ! సైఁపు వాతప్పు; మో
క్షానందప్రద! నీకు నీవె సరి; దేవా! భక్తచింతామణీ॥ ౧౬

మ॥ నృపుచిత్తం బొకరీతి నుండఁ, గ్రియ వేఱేలాగు గావచ్చు; వా
నిపనుల్ వేగురమీఁదుగా జరిగెడున్; విశ్వేశ! నీయిచ్చకున్
విపరీతంబు ఘటిల్ల, దంతకును నీవే గాన; నాపై భవ
త్కృపయున్నన్, జెఱు పెట్లు నా కగును? దండ్రీ! భక్తచింతామణీ॥ ౧౭

మ॥ సమయం బక్కట లేదు; వేఱొకరివాక్సాహాయ్యమున్ వల్దు; లం
చము పంచం బనరాదు; గొప్ప,కొలఁ దాచం గూడ; దారార! యిం
తమహారాజవు విందు వాదరమునన్ మావిన్నపం; బెల్లడం
బను నల్పాధిపులందె తోఁచుఁ; బరమాత్మా! భక్తచింతామణీ॥ ౧౮

శా॥ ఆశాబంధము లన్ని యూడ్చి, యనురాగామ్రప్రవాళాళి సం
తోషోద్భిన్న ఘటించి తోరణములన్, దుష్టి న్సుధాలేపన
ప్రాశస్త్యం బొనగూర్చి, భక్తిమయదీపం బుంచుమానీందిర్యా
తోత్కర్షంబుల్ గద వాసయోగ్యములు నీకున్? భక్తచింతామణీ॥ ౧౯

శా॥ దూడం బే యని యార్వ నాఁకటను, దోడ్తో ధేను వంభా యనున్;
గూడం బాలును వత్స మెం దరిగినన్; రూపింప నీవాని పై
నీడెందం బిటు లుంచు నంచుఁ దెలుపన్ శిక్షించితో యట్లు? నీ
జాడల్ నీపనులందె చూపఱుతు; వీశా! భక్తచింతామణీ॥ ౨౦

శా॥ ఆకాశంబును, భూమి, యన్ పుటలు రెం; డం దెల్ల నీశక్తియున్,
నీకారుణ్యము, నీమహత్త్వమును, నీసే ర్వాదిగా నన్నియున్,
నీకుట్టిల్ చదువంగ వ్రాసితివి, తండ్రీ! భావగర్భంబుగా;
నా కే మర్థము గాదు నేర్పవె, యనంతా! భక్తచింతామణీ. ౨౧

మ॥ తనదేశంబు, స్వభాష, నైజమత, మాత్మప్రాక్కులాచారమున్,
దనదేవోత్కల నెత్తెఱంగున, సదా దానట్లు ప్రేమించి, త
ద్ఘనతావ్యాప్తికి సాధనంబు లగుసత్కార్యంబులన్ సల్పఁగా
నను వౌబుద్ధి యొసంగు నీప్రజకు; దేవా! భక్తచింతామణీ. ౨౨

మ॥ పులకండంబులు మేళవించుసలిలంబుల్ గావె, యోదేవ! ని
శ్చలభక్తిప్రతిపాదకంబు లగుయుష్మద్దివ్య చారిత్రముల్
గలయం గూర్చినకబ్బముల్? పెఱకృతుల్ తావృజ్యనోజ్ఞంబులే?
జలముల్ దీటె రసాయనంబులకు? నీశా! భక్తచింతామణీ! ౨౩

మ॥ పయిపై దుస్తము మెత్తఁగా మణిఁగి, శోభాహీన మావ్యాకుశే
శయకోశంబు, త్వదంఘ్రిసంస్మరణభాస్వద్రోచిచేఁ గాక, బో
ధయుతం బై యలరారునయ్య? పరమాత్మా! నీకృపావీక్ష చే
శ రెటుల్ నేకుటుఁ దాదృశస్మరణదీక్షల్? భక్తచింతామణీ. ౨౪

## భగవచ్చింతనము.

---

మ॥ పరమాత్మా! నిను నేమఱింపనివి సంపత్తుల్; నినుం బ్రీతిచా
తురి నత్యాతురతన్ సదా మఱగి, యొందుం బోని డుల్లంబు; నీ
దరికిం జేరెడుదారి నారయ సమర్థం బైనదే బుద్ధి; నీ
పరిచర్యన్ వినియుక్తమే తనువు; దేవా! భక్తచింతామణీ. ౨౫

మ॥ నిన్నే యన్నిట నేనరుండు కనునో, నీప్రీతికే నిచ్చలుం
బున్నెం బేపురుషుండు సల్పెడినొ, నీమోక్షం గనుంగొంచుఁ దాఁ
దిన్నంగా నెవఁ డాచరించునొ క్రియల్, దేవా! యతండే భవ
త్సాన్నిధ్యంబున కర్హుఁడౌను; బరమాత్మా! భక్తచింతామణీ. ౨౬

మ॥ హృదయం బెంతయు వేఁడి యొక్కఁగను, నీవే దిక్కటంచున్, భవ
త్పదపద్మంబుల వ్రాలి వేఁడినది, నీభక్తుండు, సందేహ మ
న్నది లే కొందును, నిక్కమంబు నిజమున్ సత్యంబు ముమ్మాటికిన్,
మఱి విశ్వాసము గల్గియున్నఁ; బరమాత్మా! భక్తచింతామణీ. ౨౭

మ॥ చెలఁదుల్ సుందరమందిరంబు బలెం, జీకాకుగా నింద్రియం
బులు డెందంబున నాసనూలి తెర లేపారి ద్దల్లుమంచంగ న
ష్టులుగా నొప్పరికింతురయ్య మఱి తజ్జ్ఞుల్, త్వత్పదధ్యానకా
ళిలిచే నూడ్వక వాని నవ్వహాము? నీశా! భక్తచింతామణీ. ౨౮

శా॥ లోఁగన్నన్ వెలిగన్నుఁ బోల్ప, నివి రెండుం గాకికన్నుల్ గదా?
యోగీంద్రస్తుత! నిన్నుఁ దన్నును, వసుం దోషంబు వీక్షింప; నీ
రాగత్వంబునఁ గానలెం దప మొనర్పం బోరె రారాజులున్?
భోగాసక్తుల కెట్లు మోక్షసుఖ మబ్బున్? భక్తచింతామణీ॥ ౨౯

శా. ఎల్లన్ నీ వయి యుండ, నన్నుకు నీ వెంగు గనన్ రావు; వి
ద్యుల్లేఖాయుతకోటిభాస్వర! నిను న్దోల్తున్నా మాటలే?
యల్లోకంబు జనంబు; జీవగుణ, దన్యోన్యలగ్నంబు; వెన్నులా
కల్లాపం గల దీవు లేక? పరమాత్మా! భక్తచింతామణీ. ౩౦

మ. పరిమళ్లింతటిపాప లోప మయి, నిక్కంబంతయుం బోకె, ని
వ్వరిమల్లింతే లేక నాత్మ గలచె, బ్రహ్మాండకోటుల్ సదా
పరమాణుక్రియ, రోమకూపచయమున్ నారాయణ శ్రేణిలోఁ
దిరుగన్ భాసిలు నిన్నుఁ గాన; శుభేశ! భక్తచింతామణీ. ౩౧

శా. నీపాదంబుల కింతదూర మగుటల్, నీచింతనం బాత్మలో
దీపంబుం బలె వెల్గకుండుటలు, నెందే నీ కనిష్టంబు లౌ
వ్యాపారంబులలోనఁ జొచ్చుటలు, దప్పన్, దేహికున్నే దురా
పాపత్తుల్? గన రక్ష సజ్జనులు; దేవా! భక్తచింతామణీ. ౩౨

---

## భక్తవాత్సల్యము.

---

మ. పరలోకంబున మేలు సౌఖ్యపద, నేర్పై కాలం బేదన్
బరికింపన్, బురుషాయుషం బిల మహాపాథోధి యం దల్పకే
శరమై తోఁచెను; నైన నీవిధుల మెల్లంగాఁ, బ్రసాదింతు వా
చిరసౌఖ్యంబును నేరవల్పమున నీ; శ్రీభక్తచింతామణీ. ౩౩

మ. తల చూపంగనె తుందివేయుట ప్రశస్తం బంచు నూహించి, భ
క్తులకోపాంబులు సాగనీయక, విపత్తుల్ శిక్షగాఁ బంచి, హృ
చ్చలనంబుం గలిగించి, వారలను బశ్చాత్తప్తులం జేసి, వ
త్సలతన్ శుద్ధుల జేగ చేయుదువు గాదా? భక్తచింతామణీ. ౩౪

శా॥ మా మర్యాదలఁ బట్టి నీకుఁ బ్రభువా! మర్యాదలం జేఁత; సృ
ష్టా! మా యిష్టతఁ బట్టి దేవరకు నిష్టానిష్టతాకల్పనం;
బీపైఁ గోరెద మా ప్రవర్తనము మా కే తగ్గదా? గాదచిం
త్యామేయాత్మ ; కైవ భక్తిఁ గనుదీశా! భక్తచింతామణీ॥ 35

శా. దాసుల్ గొందఱు, ప్రాణముల్ విసివి, నిందల్ సేయుచున్నారు ని;
న్నా సంకోచము నీకు లే; దవి తదీయార్తప్రలాపంబు లం;
దో సర్వేశ్వర! వారు వీరు బలెఁ గా, వుల్లంబుఁ జూ తీవు; నీ
కీసుల్ రోసము నున్నె భక్తులెడఁ? దండ్రీ! భక్తచింతామణీ. 36

శా. ఆహా! నామది కెంతహాయి, పరమాత్మా! కొండ పైఁబడ్డ, ముం
జే హేలాగతి నొడ్డి, యడ్డి పరిరక్షింతీవు నన్నన్నయు
త్సాహం బుద్భవ మైన దాదిగను; నీదాసాళి కెల్లన్, భవ
ద్బాహుద్వంద్వము వజ్రపంజరము గాదా? భక్తచింతామణీ. 37

శా. నా యాగంబులు కోటికొండ లయినన్, మన్నించి లోఁ గొంటచే,
నీయవ్యాజకృపారసం బొకమహానీరాకరంబే యగున్;
స్ఫాయద్వాడబవహ్నిచందమున, కెన్నం డైన నం దుబ్బునో
నీయుగ్రత్వ మటంచు లో వడలుదున్ నే; భక్తచింతామణీ. 38

## భక్తలక్షణము.

మ. సకలంబున్ విశదీకరించి పగ, లాచ్ఛాదించు సమ్మోహప; మ
ట్లె కడున్ లౌకికజాగరంబు, విషయాళిం దెల్పి నిద్రాటు; నిం
దుకు భిన్నంబు తమిస్రవోలె, నను పొందున్ యోగపున్నిద్ర; యం
దె కదా తజ్జ్ఞులు జాగరూకు; లఘుభేదీ! భక్తచింతామణీ. 39

శా. మేనుల్ బుద్బుదముల్; సిరుల్ మెఱుపు; లెమ్మెల్ మోసముల్; మీసలన్
జేసెల్ భోగము; లాలుబిడ్డ లెరవుల్; నెయ్యమ్ములున్ మాయముల్;
నానావిశ్వము స్వప్న మంచు, మృగతృష్ణం బోలె సంసారమున్
జ్ఞానుల్ నమ్మక, నిన్నె కొల్తురు; ముకుందా! భక్తచింతామణీ. ౪౦

శా॥ తా నెవ్వేళను ధ్యానకల్పితభవత్సాన్నిధ్యముం గాంచు, నా
స్థానం బే భవనాశ కాశి, యభవా! తత్కాలసంభూత మా
నానందాశ్రుఝరం బఘాపహరగంగౌఘంబు, నంతర్ముఖుం
డౌ నీభక్తు; డింకుతీర్థము లింకేలా? భక్తచింతామణి॥ ౪౧

శా. ఆనందాశ్రువు లర్ఘ్యపాద్యములు గా, స్వాంతాంబురుట్కర్ణికా
సీనుం జేసె యసంఖ్యలోకయుతకుక్షిన్ నిన్నుఁ, దద్భార మ
న్యూనం బౌట భరింప రామి నన, మౌనుల్ నిశ్చలత్వంబునన్
ధ్యానావస్థను గానవత్తురు; ముకుందా! భక్తచింతామణీ. ౪౨

మ. నినుఁ జింతించుచు, నీమతం బెఱుఁగుచున్, నీయిష్టమున్ సల్పుచున్,
దనకుం జుట్టము, పక్క మెల్లజగమున్ దైవంబు, నీవంచు, స
జ్జనుఁడై, కుమ్మరపుర్వుచందమున సంసారంబునం గండి, ని
న్నెనయున్ భక్తుఁడు పోయి గాఁడుదకుఁ; దండ్రీ! భక్తచింతామణీ. ౪౩

మ. నగుచున్, బాడుచు, నాడుచుం, దిరుగుచున్, నానాక్రియల్ సల్పువా
డగుచున్నన్, స్వగృహం బెటుల్ దలఁచుఁ గారాగారబద్ధుం, డటుల్
జగతిన్ భక్తుఁడు దేహయాత్ర రుచితో సాగించున ట్లుండి, ని
న్నగతింగాఁ దలపోయు నెప్డుఁ; బరమాత్మా! భక్తచింతామణీ. ౪౪

మ. తనలో నవ్వుఁ; దనంతనాడుఁ; గొణగున్; ధ్యానించుఁ; గేల్మోడ్చుఁ; గ
మ్మన కుంతున్; బులకాంకితాంగుఁ డగు; బాష్పాకీర్ణుఁడౌ; నిశ్వసిం
చును; వెక్కున్; వెఱఁగొందు; మైమఱచు; మెచ్చున్; సచ్చిదానందమూ
ర్తిని నిన్ భక్తుఁ డజస్రమున్ మరగి; తండ్రీ! భక్తచింతామణీ. ౪౫

శా. నీతో నవ్వులు; నర్మగర్భితములున్ నీతోడ; సల్లాపముల్
నీతో; ముద్దులు, ముచ్చటల్, మురిపముల్ నీతోడ; విజ్ఞాపనల్
నీతో, పాటలు పాట లేకతములున్ నీతో; జగంబంత యున్
నీతో నే సుమి నీదుభక్తునకుఁ; దండ్రీ! భక్తచింతామణీ. ౪౬

మ. అడఁగం ద్రొక్కుదు గడ్డిపువ్వులను; గుండాదుల్ తలం దాల్చు కై
వడి, దీనాళి ధిక్కరించి, ధనులం బూజించు లోకంబు; గ
వృశుని ప్రేమఁగూడి యుండు? నీవు నిజ మాధవుండు, నీ వారింగాఁ
గడవారిన్ గడు గారవించు; మునిపక్షా! భక్తచింతామణీ. ౪౭

మ. ఎవ రేమన్నను, నేమి చేసినను, నెందెం దేమి ప్రాప్తించినన్,
భువిలోనం దన కేమి గావలసినన్, బుత్రుం దల్లిం బరెన్,
మివులన్ భక్తుఁడు, నిన్నె పేరుకొనుమన్, నీవంక కే వచ్చుఁ, గ
ర్తవున్ భర్తవు నీవె గానఁ; బరమాత్మా! భక్తచింతామణీ. ౪౮

శా. నిన్నున్ భీషణభీషణుం డనఁగఁ దండ్రీ! విందు; నైనన్, భవ
త్సాన్నిధ్యంబున కేను రా వెఱవ; వత్సా రావు గోవైనఁ, దాఁ
జన్నావం జన కున్నె? తోఁచ యది వాత్సల్యంబునన్ జేఁపదే?
పన్నుం గ్రిమ్మల నిచ్చి కావు; దురితఘ్నా! భక్తచింతామణీ. ౪౯

శా. లావణ్యంబును జంద్రమండలమునన్, లాలిత్య మబ్జంబునన్,
బ్రావృణ్మేఘమునన్ గృపారస, మపారశ్రీ ఖనిశ్రేణి, ని
ర్లేపత్వంబున నించు కించుక భవచ్ఛృంగారభావాదులం
దా వీక్షించి, వరించె నిన్ మతి; మహాత్మా! భక్తచింతామణీ. ౫౦

మ. తనుఁ దా వాపతి, దేవ! నిన్ వలచి, సంతాపంబున న్వేఁగుటన్
గని, యన్యంబులు మాని జిహ్వక, యఖండపాంథ వాంచద్భవ
ద్ఘనకల్యాణగుణానువర్ణనల నోదార్చున్; ద్వదాలింగనం
బున నింకన్ సుఖపారవశ్య మెపు డబ్బున్? భక్తచింతామణీ. ౫౧

శా. చెప్పన్ సిగ్గగు దేవ! నా నతివిశేషల్; చింతాద్వితీయంబుగాఁ
దప్పుల్ గణియించుకొంచుఁ, దనరం దద్వైతసంవాదనం
బెప్పాటన్ లభియించునో యని, సదా యేకాంతమం దశ్రులన్
దొప్పందోఁగు; సమస్తమం దరుచిఁ జెందున్, భక్తచింతామణీ. ౫౨

మ. అలవాటై చనుఁ గాని యింద్రియము లత్యుద్వృత్తులం దాముగాఁ;
గల లేమో యని తోఁచు రేయి పవ లేకార్యంబులు న్నాకు, నా
తలఁ పెల్లప్పుడు నీయధీన మయి చింతామగ్న మౌ చుంట; నీ
వలవశ్యౌషధకారి వేమొ? పరమాత్మా! భక్తచింతామణీ. ౫౩

మ. అఁటయం బాంధవు కడ్డు లేమడలు గావా? దేవ! నానాఁటికిం
గళ నే కల్పగు లత్యుదారము జిరనిరీక్షం జేసి? యుష్మత్కటా
క్షలవం బెన్నఁటి కబ్బునో? మతికి నాశ్వాసం బదెన్నండొ? ప
ల్కులు వేయేమిటికి, కాళ నూనుగాని యుండున్; భక్తచింతామణీ. ౫౪

మ. ఫలికింప న్విధి లేక ప్రకృను బుద్ధిభ్రమాపకాళంబు సం
ధిల్లు కుండెను; బరమేశ! తా నఖిలము న్వీక్షింను రూపాదులన్
దెలియం జాలని చూపున! స్వరములున్ విన్పించు భేదాదిసం
జ్ఞలు దక్కన్, మతి నీను మేలుపడి; యాశా! భక్తచింతామణీ. ౫౫

మ. అవికారుం డజుఁ డద్వితీయుఁ డఖిలైకాధారుఁ డాద్యుం డర
ష్టవిహీనుం డగుణుం డనుపమాశం, దారతమ్యంబు నే
వనలోకి పగా, కటా! యుపనిషత్ప్రార్థ్యంబు నా కందునే
యాః వేకక్షితి? కంచుఁ గుందు మతి; దేవా! భక్తచింతామణీ. ౫౬

శా. చాలుం జాలును! నామరూపములు లేశంబైన లేవట్టి నీ
శాలాయత్తపదిం జనందు కర్హ్యోఁ దగుపాత్రియశ్చిత్త; మిట్టల్ సదా
జాలిం గూరి, స్వయంప్రతాగమనః బశ్చాత్తాపముం బొంద నేఁ
బాల్పైతిన్; దుది నాకు నీగతియె దేవా! భక్తచింతామణీ. ౫౭

మ. పొగయున్ మిక్కిలి పొర్లియున్న మంచు వన; సర్వేంద్రియాల్ సున్నపట్టె
చ్చుగ మేనం గాలు; పెక్కుదుక్కముగ వచ్చె వ్యాధి నా; నాపదల్
మిగులన్ శైత్యము వెంబడించు; స్వామీ! నా మనస్తాపమే
యగు నా కూటు నీ ప్రసాదమున; కీశా! భక్త చింతామణీ ౫౮

మ. పొడుపుంగొండను నిండుచందురుడునుం బోలెన్, మనోవీథి ని
ప్పుడు చూపట్టుచు, దేవ! నన్ను జలధిం బొంగించుచున్నావు; నా
యొడ లేమో జలమందు ముంచి తీసిన ట్లొప్పారు నిప్పట్టున ;
జడిగొంచున్నవి బాష్పముల్ పులకలెత్తెన్ ; భక్త చింతామణీ. ౫౯

శా. నూనె న్మే నఖిలంబు పూయబడి, కన్నుల్ మండ జీకాకుగా
దా నెంతో తప వుండి యుండి; స్నానం బాడువాడుం బలెన్,
నా నా పంక జుగుప్సితం బగుచు నుండన్, నిన్ను ధ్యానించి నా
డానందంబునఁ దేలు నా మనసు; దేవా! భక్త చింతామణీ ౬౦

శా. ఆచారంబులు భిన్నముల్; మతములు వ్యత్యస్తముల్; దేశభా
షాదేవ్యాదులు పెక్కు; లందు గుణదోషస్పర్థ నాకేల? దే
వా! గౌరీపతి! సత్యకాంక్షి నయి నిన్ ధ్యానింతు, నా కిష్టసి
ద్ధోద్యమం జేయుదు నట్లు; నమ్మి చనియెదన్ ; భక్త చింతామణీ ౬౧

— - -

## సానుతాప ప్రార్థనము.

శా. నీవోటన్ భయభక్తు లున్నవి; పరిజల్ నిందింతురో యన్న సం
కోచంబుం గల; దాపదల్ దలంచినన్ గుండెల్ చలించున్ ; దిగుల్
దోఁచున్ నాకరబాధ లెన్న; నిటు దా దుఃఖించుచున్, సాగిన
న్నాచిత్తం బలరారు; దోయ దఘు మన్నన్ ; భక్త చింతామణీ. ౬౨

శా. తేలుం జిత్తిరుఁ బాఱు వెల్గున బలెన్, దేవా! భవత్సన్నిధిన్,
జాలం దత్తఱి మొందు నాహృదయ, మజ్ఞానాంధకారంబునన్
వాలాయం బడుపక్కృతుల్ మరగి తా నర్తిల్లు చుంటన్; గృపా
వాలా! త్రిప్పవె దాని సత్కృతులకున్; భక్తచింతామణీ. ౬౩

మ. అవినీతిం జెడుదారులం దిరుగ, నీశా! నాటి గాటంబుగాఁ,
జివుకం బాఱక, నాఁడు నాఁటికిఁ గడున్ జీవెక్కి, వీరిలన్ సెలల్,
పవలున్ రేయును, నామతిన్ వెతలవన్ బాత్సేయు నీఘోరదు
ర్భవపున్మల్లుల నూడ్చి కావు కృపః దేవా! భక్తచింతామణీ ౬౪

మ. అనఘుం బౌధవదీయసృష్టిని వైయర్థ్యంబు పాటిల్లునే
యనునాక్షేపము నుజ్జగించి, పరమాత్మా! యిన్మహిన్ నిష్ఫలో
జనుఁడన్ నే నని విన్నవించుటకు నే సందేహమున్ లేద; దై
వను దీనున్ శరణాగతున్ విడువ కన్నా; భక్తచింతామణీ. ౬౫

మ. అకటా! దేవ! పాపసన్నిధిని జేయంబడ్డ నా పాపలం
దొకటిన్ నిష్ఫలమంగ లేదయితి; నన్నోమంగదే యుంచు, నే
మొకముం బెట్టుక వేఁడుకొందు నిఁక ని..; బోనీ, మఱేదిక్కు? నన్
డకటోంకుంబరమేశ! దిద్దుకొను బిడ్డన్; భక్తచింతామణీ. ౬౬

శా. జాగ్రత్స్వప్నసుషుప్తులం గడచి శేషస్థం; బేమి యన్నన్, మదో
దగ్రత్వంబున నొంట రెంట గలుషవ్యాపారముల్ చేసి, నీ
యుగ్రత్వంబున కైతిఁ బాత్రమును నే; నో దేవ! పుత్రుల్ సదా
నుగ్రాహ్యుల్ గద తండ్రికిన్; దేలు దయ నన్నున్; భక్తచింతామణీ. ౬౭

మ. అకటా! చిన్నటనాఁటనుండి యును జేయంబడ్డ మద్ఘోరపా
తకముల్ త్రివ్వఁగఁ ద్రివ్వఁగా, హృదయగోత్రంబందు దేవా! భయా
నకభంగిం బ్రభవిల్లు శోకఝురిలోనన్ మున్గి, పూతత్వదీ
యకరాలంబము గోరు నా కభయ మిమ్మా; భక్తచింతామణీ. ౬౮

మ. పరిమాణం బిసతంతు వెంతయును సూక్ష్మంబు; దానికన్నన్ మహా
తిరసూక్ష్మం బగు నాకుజల్లతిలలో దారం; ఆహా! దానిన
ప్పరువుం బోలెను, నంతకన్నను గరంబున్ సూక్ష్మమౌ నామనం
బరి గా వేల్పులును; దివ్య దంతకది యేమో? భక్తచింతామణీ. ౬౯

శా. ఎండం బచ్చన గంది పైరు, జడివా నేలాగు రాఁ గోరునో,
చండార్తిన్ మదమేది, తావకకటాక్షం బట్టు లాశించి నే
నుండన్; గొండొకనాటి కైన నను నీ వోదార్తువో, కర్మమి
ట్లుండుం బొమ్మని యూరకుండువొ? కృపాళూ! భక్తచింతామణీ. ౭౦

శా॥ అన్నం బంచును, వస్త్రమంచు, గృహమంచు, నాలంచు, జాలంచు, ని
ట్లెన్నో భంగుల, నెండలో యటులు; రే లీగోఁజు నా కంటివా,
మా నోఁకట్లంపవు నిలఁపఁ దోఁపక జగంబుల్ చేసి, నేఁడిట్లు మ
మ్మన్నన్ మాబ్రతుకెట్లు? దిక్కెవరు? దేవా! భక్తచింతామణీ॥ ౭౧

శా॥ ఏవం పుంబ్రతు కెన్నినాళ్లు? లేక నా కీరాదె యారోగ్యముల్?
నేఁకల్ నీ కొనరింప, నన్నరసి రక్షింపం బరుల్ వత్తురే?
నావాఁ డీదన నున్నె? యన్నయభిమానం బింత లేదాయెఁగా?
నీవే యీవిధ మైన, నింకఁ దగ వున్నే? భక్తచింతామణీ॥ ౭౨

మ॥ కడగండ్లం బడు చిట్లు నీదయకు నేఁ గన్పట్టకున్నాఁడ; నె
క్కడ నున్నావు? కృపాసముద్ర! మొఱ నీకర్ణంబులన్ సోఁకదో?
పెడకర్ణంబులఁ బెట్టెదో? విసివితిన్, కేసారితిన్; వేగఁ గా
యిడ కిట్లార్పినఁ బోవ నేమిగతి? తండ్రీ! భక్తచింతామణీ॥ ౭౩

శా॥ రంగత్స్తోత్రమనాద్యమాత్యధనుపాతంబుల్ వికారంబులై
బ్బాగిఁ బొందిన, నన్ని చిత్తనిరసకున్ బద్ధ్యుఁడై యానట్లు, నీ
కంగీకారమ కాని జంతువుల వ్యత్యాసంబు సర్వంబు, మా
కుం గోరం బిది; మాము రెన్నఁడు దొలంగున్? భక్తచింతామణీ॥ ౭౪

మ॥ “ధనికుల్ తోళము దీయ నప్పటికిఁ జేల్ ప్రాణముల్ వాయువా”
రవలి శ్లోక్తి తలంపుగాఁ గడునె నిన్నర్థించుచోఁ గూడ? నో
యనఘా! కారుణికోత్తరుండ వట, నాయార్తిం గనం జాలుదే!
నను వేఁగింపక ప్రోవు మింతటఁ; ననంతా! భక్తచింతామణీ॥ ౭౫

శా॥ నాకో ల్వాపడమెప్డు కష్టంబు నను మానం బైన, నేఁ డోమి; ని
క్కాలంబున విస్మరింతు నపుడే యోచింగ రాదయ్య? లో
కైక ధారుఁడ వౌఁ! నీకు వేరయ్యె, యేచెర్యనీ రానదు?
పాకు ల్మాని మదీప్సితం బొసఁగుమా; సద్భక్తచింతామణీ॥ ౭౬

మ. త్రిజగన్నాయక! దీనరక్ష! భవదుద్దేశానుసారంబు నిన్
భజియింపన్ బహుసేవకుల్ గలరు; గానన్ నీ వుపేక్షించినన్,
స్వజనంబుల్ కడఁ జేర్చి ప్రోచుదొర వేఱే లేమి, నీయంఘ్రులే
ఋజుభక్తిం గొలువంగ నాకు విధి యయ్యెన్; భక్తచింతామణీ. ౭౭

శా. అన్నా! యే మనుకొంటివయ్య? పరమాత్మా! యీ భవంబందుఁ బా
మున్నెంటం బలె నుండి ఖేలుచు, మెట్టో యన్న కన్పించుకో;
పున్నారయిక నార్పఁ దీర్పనోకరయ్యో! నాదుకు యోగ్యము సే
య న్యాయం బగునయ్య? ప్రోవఁగదయయ్య! భక్తచింతామణీ॥ ౭౮

శా. నాపై రందు భవత్కటాక్ష మిఁక నైనన్ న్యాయమా? రక్షకా!
నిపాలం బడినో? నినుం గొల్వనో? నీవాఁడ గానో? యెరుల్
ప్రాపున్నారో? యెఱుంగనో? ఋతువో? ప్రాణుల్లియుందోగదే?
తపం బగ్గల మార్పరావె; పరమాత్మా! భక్తచింతామణీ. ౭౯

శా. “మై కంకాళము గాఁ బిపీలికలచే, మాళిం జల్ పిట్టగూం
డై కన్పట్టఁగ, బట్టబైలను నిరాహారంబుగా నీతమో
డాకారంబున నిండ్లుఁ బూండ్లు దప వహో! సల్పి వేసాతో”
వా కీర్తిన్నని మిన్న కే మన పవన్నా; భక్తచింతామణీ. ౮౦

మ. కటువుల్ పల్కుచు వాల్కఁ గొట్టఁగొన దాఁకన్ వచ్చి రక్షింప విం
తుం గనం, జూతట, నీమహత్త్వము, దయాదాక్షిణ్యసౌజన్యగా
ఢ్యాసన్మార్గఘనాపటుత్వము, లుదారత్వంబు, ధీరత్వ మిం
కెట్లో నర్ణింపఁగ నాఁగు; నైఁపవె యపజ్ఞన్; భక్తచింతామణీ. ౧౦౦

---

## వివిధ ప్రార్థనలు.

---

మ. పెనుఁజోఁకల్ చిలుమీల మిక్కుటము గదా? విశ్వేశ! దేవాళికిన్
మనుజుల్, తిర్యగనీకముల్, జడములల్మెన్ సర్వాత్మనా శ్రీరమా
జన నొండొంటికి నన్ను మనుష్యుఁడు, నఖండం బౌట, యొక్కత్రతకా
ల నిరీక్షామృతవృష్టి నిన్నిహిమాంగా? భక్తచింతామణీ॥ ౧

శా. కొంటెకిన్ గంచితి; నూలుఁదోయురకృపాకూపా! కాపాడుమా
తండ్రీ! తత్స్వగదానశాపవశితాస్త్యం బజస్రంబు గ
ద్గొంతున్ మిన్నుల, గద్గదంబ ప స్తులఁ గమన్ శోభిల్లనొప్పు నం;
బెంకుం జేయుక ధైర్యపర్వతము? స్వామీ! భక్తచింతామణీ ౨

శా. ఎన్నో ప్రాణులు పుట్టుఁ గిట్టుఁ గుటిలా? నేమైన మే లున్న దే!
నిష్ఫలం గాన యీజీవనము, తండ్రీ! నిష్ఫలంబే కదా!
మున్నీటి వ్రణములట్లు నీగుణగణంబుల్ దేవి జీవించెదన్;
నన్నున్ ధీరుఁ జేయువే దయ; ననంతా! భక్తచింతామణి. ౩

మ. చదువుల్ నేర్చినదానికిన్ ఫలము, నీచందంబు దాఁ గాంచుటే!
యదియే విద్య; యవిద్య సర్వమును; విద్యాదానమున్ జేయువే;
సదయాత్మా! నిను నీవుఁ దక్కఁ దెలుపన్ శక్యంబుగా దెవ్వికిన్;
మది నిశ్శూన్య మొనర్తు నీవుఁ, బరమాత్మా! భక్తచింతామణీ॥ ౪

శా. నే నద్వంద్వుఁడఁ గాను; నీ నుతను తండ్రీ! నా కెఱింగింపవే;
నా నాత్మం బెటు లగ్గనో వగల లన్; సద్భావ్యుఁడ వీవు గదా?
కానీ నీవి యున్న సన్నుతములో కావో? మదీయాత్మమా!
మానింపంగద కాని దానిఁ; బరమాత్మా! భక్తచింతామణీ॥ ౮౬

శా. తత్త్వమ్ముం జను దత్త్వమేర్చుచు వేత్తం గాన; నా యందు దా
సత్వమ్ముం దనయత్వముం బరమశిష్యత్వమ్ము భావించి, దే
వత్వమ్మున్ జనకత్వ ముత్తమగురుత్వ మ్మొప్పు గావించి, య
జ్ఞత్వమ్మున్ దొలఁగింపు నాకుఁ; బరమేశా! భక్తచింతామణీ॥ ౮౭

మ. కను లెప్పల్ నిజపక్షయుగ్మకము గాఁ గాలంబ తిక్షీపతఙ్
జను; నీవిచ్చిన గాయమవం దొకని మేషం బైన నిప్పం
బుగ జేయం గమన సొప్పు; దీర్ఘములుబ్బంగ నుం చేపట్టి, స్వ
ద్వినియుక్తాయుషుఁ జేయవే యిఁక కృపాబ్ధీ! భక్తచింతామణీ॥ ౮౮

శా. ఎన్నో స్వప్నల ల్ ఘోరంబై, దినతో నేపార రాపాడు నం
చు న్నటించినయొక్క దుష్టలతికల్ నూ టల్లి సేలంటురీ
తి, నన్నున్ మఱియుచ్చ దుమున్, దీపింప కన్గొటు నా
త్మ స్నేహతవ కతి రంగ యవి ప్రేమ; భక్తచింతామణీ॥ ౮౯

మ. మమకారంబును గోల్పడ్డ బాంధవమ్ముం దోఁచు పుష్పమ్ము చెం
తనుఁ బోనఁగ మొదలెత్తుచీమవలె, నానందామృతాస్వాదనాం
ధకమై యాత్మ పరాత్పరుండవగు నీసాన్నిధ్యము న్జేర ని
ష్టకడంగెం బసివట్టి; నింపు జతనంబున్; భక్తచింతామణీ॥ ౯౦

మ. త్రుటిలో రూపఱుమర్త్యకీటములయీ కోరిక ప్రసాదంబు లెం
తటి? వేమర్యోడు వీనిచేత? నవి యాత్మం దాఁకునే? నాకు నె
ప్పటికిన్ యుష్మదనుగ్రహాగ్రహములే పాటించి వర్తించునం
తటిధైర్యాదులఁ బాదుకొల్పు; పరమాత్మా! భక్తచింతామణీ ౯౧

మ. గగనంబంబుదబృంద మండితము సాంద్రంబైనదా భాసిలున్?
మగణంబుల్ నరునందు నాపదుడలికి శోకిల్లు నాశ్వాంతి; య
ట్లగుటన్, నాకుఁ దృఢంబు నెప్పుడు ప్రాప్తించినన్, సైఁచి యో
ర్పుగ వర్తించెడు ధైర్యమీయవె; స్వయంభూ! భక్తచింతామణీ॥ ౯౨

మ. అన్యాయం, బాసయుఁ, దోసమీసు, నిరర్థాసక్తధీ, యాదిగ
ల్గినదోషంబు లడంచి, నాకు బుద్ధి, మోక్షం, దృప్తియున్, శాంతి, సై
షణ, మార్యోగ్ర మాస్యయోగ గణములన్, మొలిపింపవే నీనిపే
దనకంబర్క్షఫలంబు లిమ్ము పరమాత్మా! భక్తచింతామణీ॥ ౯౩

శా. ఈకష్టం బిలఁ గల్గవమా? సుఖము దానెచ్చో? సుఖంబా? క్షణం
బే కాదా యిహజీవనంబు? పరముం బేక్షించినన్ దబుమా
త్రైకస్పష్టమె యక్కిరంబులు పరమాత్మా! పేయమం దుచ్ఛమీ
లోకంబున్నది కక్షిఁ జెపుఁగదె నాకున్; భక్తచింతామణీ ౯౪

శా. నాకీ పీశ్వర! యే మొనర్చినను, దాన గోపాలుం గిపాలుం
గాకుండం గరుణింపవే, నాకు! యిట్టట్టుల్ భయ తెప్ప నా
లోకంబుల్ దలఁపింపుఁ గాన, నా యేలెస్సైన, నోగ్గుల గృతుల్
లే కే నిట్టులు వేఁడు చున్ననిను, దండ్రీ భక్తచింతామణీ. ౯౫

శా. సామాన్యంబు విశేష మారసిరు దగిల్, సౌఖ్యార్థ వీరప్రవృత్తి నీ
శా! మా కిచ్చిన, నందు రెండవది యెట్లైనన్ సరె గాని, యా
సామాన్యంబున కేమియుం గొఱత రాసంకల్పముం జేయ; కో
స్వామీ! యీమన విన్నపంబు, సద్భక్తచింతామణీ. ౯౬

శా. పూవు ల్లాయలఁ బండ్లు పుణ్యఫలముల్; బుద్ధ్యాత్ముల్ వాదంబుల్;
దీపా పట్టెను బాణ మచ్చట యగున్; దేవా! యుపేక్షింపకే;
శా శెల్లప్పుడు నీప్రపంచ మనుదాత్రిష్టావటి కీవే గదా;
యోపాపఘ్న! వెలార్పవయ్య యపమృత్యున్; భక్తచింతామణీ. ౯౭

మ. గుణులోద్దామ సురగణాంగణంబున సుమన్ దూరంగా నుజ్జ్వలోద్దిల్లు వి
శ్వములో నుంటిని; నన్నుఁ గాచినను నా శక్యంబె? యేగూలనుం
డి మహేశా వెడలను నేమి నచ్చినను, నీ శ్రీ హసాన్ ... వా
...ము సార్థంబుగాఁ గావు నన్నుఁ; గనుత్మా! భక్త చింతామణీ. ౯౮

శా. అన్నింటం గనుచున్న నీకు లుప్త నీయుం దుంటనే గాక, యో
యయ్యా! యెంతయు లేదనుట నీకు సుమ్ము; నీవదువే
తన్నిన్నే సకలార్థసాధనపదార్థంబు మా సేవకు; నా
పన్నుల్ నన్నుఁ గృతార్థుఁ జేయఁగదె! దేవా! భక్త చింతామణీ. ౯౯

శా. ధర్మంబు బొంకఁబు సత్యధర్మము నవుం దానోడెఁ; దన్మూల మా
మర్మంబీశ్వర! నీకె కాని తెలియన్ మాబోంట్లకున్ శక్యమే?
దుర్మార్గత్వము వృద్ధిఁ బొంద నది యెంతో సాయమౌఁ గావునన్
నిర్మూలింపవె దోషపోషకము; తండ్రీ! భక్త చింతామణీ. ౧౦౦

మ. ఇసుమంబాఁతల లెంతసుం దలుఁగవే యీవిన్నపాలంచు లో
విసువం బోక నెంతు రెంతు మనవుల్ వేవేఁ గావించి గ్రం
థసమాప్తిం బొనరింతు; ముఖ్యములు గానన్ మానఁగాఁ జాల; నీ
వసదృక్ప్రీతను వానిఁగూడ విను మీశా! భక్త చింతామణీ. ౧౦౧

మ. కరణప్రజ్ఞలు దూలకుండఁగ, నెంతో గాసిల్లకుండంగ, నన్
మరణావేశన బొందకుండఁగను, యుష్మద్దివ్యపాదాంబుజ
స్మరణం జేయుచు నుండ, నైహికముఁ జ్ఛల్ రెచ్చకుండన్, దుదిన్
వరకైవల్య మనుగ్రహింపఁగదె; దేవా! భక్త చింతామణీ. ౧౦౨

మ. వరమిమ్మీశ్వర! నేనె కాదు మఱి మద్వంశంబువారెల్లఁ ద్వ
త్పరమారాధన యోగ్యుఁగాఁ బెరిఁగి, యోతద్భక్త చింతామణిం
బరిశీలించెడివారలై పరమైశ్వర్యాయురారోగ్యులై
ధర సంతానము హెచ్చి నిన్నుఁ దుది జేరన్; భక్త చింతామణీ. ౧౦౩

మ. అరుగన్ శాలి శకాబ్దముల్ త్రిశశివేదం బైకసంఖ్యాకముల్, (౧౯౧౩)
ఖరవర్షాదిమజీవవారమున వేడ్కన్ భక్తచింతామణీ
తరలన్నూర్జితపద్యదామశతముల్ తండ్రీ! వసుం డిచ్చె, నా
తరణీంద్రప్రతుము దాల్పు వీనిఁ; బరమాత్మా! భక్తచింతామణీ. ౧౦౪

---

# అనుబంధము

మ॥ జనకుం డీల్గుట శైశవంపుదశ సంసారంబు పైఁ బడ్డ, భీ
తిని సంతోల్లక లేగబోడ్లు జడతం దిక్కాఁడె లోకోక్తి విం
టను; నేఁ డావెఱ పేవు పాపుకతనన్ యాచింతు; ముం దిచ్చి కొం
టె; నెగల్ దీర్పవె పుత్రభిక్ష మిడి వెండిన్; భక్తచింతామణీ॥ ౧

మ॥ అతిసంఖ్యంబుగ నీ వొనర్చితివి బ్రహ్మాండంబు; లం దొక్కఁ డీ
క్షితి; యిం దుద్భవ మా నసుతుణముఁ ద్వచ్చిత్తానుసారంబు జం
తుతతుల్ కోట్ల లందిఁ; గోరునెడ రాదో దివ్యచిత్తంబు? నన్
సుతభిక్షార్థి ను పేక్ష సేయుదువె దాసున్; భక్తచింతామణీ॥ ౨

మ॥ భవదవ్యాజదయామహత్వమున దేవా! లబ్ధ యశామత్ఫల
న్నవపల్లిన్ మొనయించి రాలు, మది సంతాపింపఁ బూఁబిందియుం;
దవునే యాసలఁ బెట్టఁ? గాలిపయిఁ గంటన్ గుప్ప వేయుంగదా;
భువనక్షేమవిధాయి! నిల్పు సుఫలంబున్; భక్తచింతామణీ॥ ౩

మ॥ వరదా! యీశ్వర! త్వత్ప్రసాదమహిమన్ బ్రహ్లాదరాహిత్య దు
ర్భరహృద్భారము నేఁడు దీరె; నిను విశ్వాసంబునం గొల్చువాఁ
డరుదా యిష్టఫలంబు గాంచుట? మహాత్మా! కొమ్ము సానందబా
ష్పరసాసేచనమత్ప్రణామ మనుకంపన్; భక్తచింతామణీ॥ ౪

(౩-౧౨-౧౯౧౮)

## ఆరోగ్యప్రార్థనము.

---

మ. ప్రకృతిన్ సూక్ష్మపిపీలికల్ మొదలుగా నల్ బ్రహ్మపర్యంతమున్
సకలాంగగ్రహిరంగళక్తులకు బీజం బౌచుఁ, బుట్టాదిర
త్నకభావంబునఁ బ్రాణికిన్ జఠరకోశంబందు భాసిల్లు దీ
ప్తకృశానున్ సుఖ మొంద నిన్ దలుతు; దేవా! భక్తచింతామణీ. ౫

మ. రసనన్ ద్రుప్పను దల్లఁ జేయు రసదాంజాన్నపానంపుబా
నప, మానంగకళారహస్యఖని కన్యారత్న మున్నట్టికే
లిసుధామం బెటు పంపుఁ, దట్లు గనఁ గన్గొన్ మార్పు నాలో నెటో;
పసిగా నీమర నీవె దిప్పవలె; స్రష్టా! భక్తచింతామణీ. ౬

శా. ఆహారంబును నిద్రయుం గలసి యన్యోన్యంబు మైత్రిన్ మనన్,
దేహస్వాస్థ్యము వాయ దంచుఁ, దొలఁ దానిన్ దవ్వోవచ్చెన్ దనూ
ద్రోహివ్యాధి; ద్వితీయ యోగిరమ తెర్వుం బట్టకుండంగఁ, ద
త్సాహిత్యంబు ఘటింపు మెండి; పరమాత్మా! భక్తచింతామణీ. ౭

మ. దొర, నేరంబును మోపి బందిగమునం దుంచు ద్రోయు నేదోషిన్,
తిరుగన్ వీడఁడుగా కశృంఖలుఁగఁ, దిండిన్ మాన్పి యొండించునే?
పరిశోధించి వధించి తీవు రుజ, యేపాపానకో శిక్షగా;
వరుగుం జేయుదె నోరుఁ గట్టి నను? దేవా! భక్తచింతామణీ. ౮

మ. పిల్లిఁ జూపుచుఁ బిట్టఁ జూపుచును, జాబిల్లిం జదల్ సూపుచున్,
గల్లల్ బొల్లుచుఁ, దల్లి బిడ్డ నిడి చంకం, బువ్వఁ దిన్పించు వ
ద్దిల్లన్ రేపును మాపుఁ, దల్లియును దండ్రి న్నైరి, యోరామం
బొల్లం బెటు ఘటిల్లునన్నటయి నెలో? భక్తచింతామణీ॥ ౯

శా॥ కాయం గోరపు జీవవాలునిసి యే గా, కందుపై పొందరి నీ
పారంపుం బేనుమ్రొక్కి పాతకును నా వబ్భా రంగెట్టి యా
కారం బొందితి సంస్కృతిన్ రుజను; వేడ, ద్వాద్కటాక్షాభ సా
చో రాని మ్మ, రహింతు; లోకహితవత్సూ! భక్తచింతామణీ॥ ౧౦

శా॥ సుధికుల్ నగ్నాననంబె, కొన్నవ్చి వగులుంజోడ్ యగా నుత్తపుం
ద్వా, కట్టిష్టి వ్ఫటనాణి సముదకున్ భంగంబు గల్గించి, లో
నెకొర్చ సుకిర్చ కిమ్ము జేసి, జరను న్రవే గాపకుల్ బల్మి సా
చక్కిన్ సల్పినయీారుజం దొంపు మోజన్; భక్తచింతామణీ॥ ౧౧

మ॥ భవనం బున్నది, సాంశమో, యొకవో; శుభ్రంబుం బొవర్పన్ వలెన్;
జెవి సోకున్ నిలు జెప్పుకొంప, వచంబు కేయున్ వలెన్ బాగు నాం;
దవుగో, యీశ్వర! నీవు లో విడిసి, కోత్రన్ జేయ మేన్? నీ కిటన్
దవులా సాయము? వెల్పు; సంప్ప తనుశుద్ధిన్; భక్తచింతామణీ॥ ౧౨

మ॥ ఎపుడు బా లోన్వ, దణకంబో, పైత్యమొ, కతం బేదో; యొక పెద్దరోగ
గుకువం గజ్జము, వొంగకుం గఫము; దగ్గ, దో వగ, ర్వంసునం
బొందమున్ః వ్యాస్ఫర మెన్చు; నివ్యక్కృతు న్ బోకాన్ప లేం దమ్యా వా;
జ్యోతయుండా; నమ.శే యమ నా నరకా ము; భక్తచింతామణీ॥ ౧౩

మ॥ మకర బున్ రవి చొమ్ముసర్వదినపున్ మాపంబు విచ్చేసి వెం
డి; కనుంగొ టిని నోటికట్టువని తండ్రీ! యే చిపప్బంబు లు;
న్నెక నే ద్దెఅం గోగిరంబుం బచనం బీ వన్నటుల్ సేయు, పా
పక! వాపూద్వయయుక్తి, పై ససిగ; దేవా! భక్తచింతామణీ॥ ౧౪

శా॥ సేవన్ భారము దో చునీరసత, గల్పించెం బసాదంబునం
దాఎం లేని ము నిష్టతం బొరయ నీ, కబ్దంబునుండిన్ దవుల్;
దేవా! యీవిషమామయంబుకపె నిస్తేజంబు లేముందుబున్:
నీవే దీరం బొకార్చ కావ వలె వన్ వే; భక్తచింతామణీ॥ ౧౫

శా॥ మందుం బోలెను నీవు నాచెనటి శ్లేష్మవ్యాధినిర్మూలన
మ్మందుం జాలవె? జాలముం జలుపు; దే మందుం? బురాకర్మ మం
చుందుం దాల్మిఁ; గృతాంతు నోర్పుతి; ఁదీయుం బంటు గాఁటఁగ లే
కుందే? యీశ్వర! సర్వశక్తుఁడవు గావో? భక్తచింతామణీ॥ ౧౬

మ॥ కడవం జెట్టితి పెక్కుఘట్టములు చుల్కన్ మత్తనూయాత్రయం
దడుగన్; దాని స్మరించి, తె ప్పడప నిన్ బ్రార్థింతు నార్తుండనై;
పొడముం బెట్టెడుచోట నాసయుఁ, భయంబుం గొట్టచోఁ గాదె? నా
యడియాసన్ సఫలం బొనర్పు; పరమేశా! భక్తచింతామణీ॥ ౧౭

మ॥ గతజన్మంబుల, వర్తమానజని, నాకాపించుకొన్నట్టి దు
ష్కృతులం బట్టి కినంగ, నేఁ బతితుఁడన్; శిష్టార్యుఁడన్, నిక్కమే;
పతితుం బావనుఁ జేయు నీవ్రతము, త్వత్పాదాబ్జసేవా మహా
త్మతయుం, బోకులె? నీరుజం దొలఁపు మింతన్; భక్తచింతామణీ॥ ౧౮

మ॥ కరుణాసాగరుఁ డన్న పేరిటిబిరు దొక్కండు దండుగా నీ; కది
వ్వారు గల్గించిరి? దేవ! మాదృశమహాపాపాత్మకుల్ గారె? త
చ్చిరసంబంధము నెంచి యైన, నను గాసిం బెట్టు రుగ్వ్యాఘ్రి భీ
కరదంష్ట్రల్ పెకలించి, కాచికొను మింకన్, భక్తచింతామణీ॥ ౧౯

శా॥ కైలాసంబున కో, శిలాఘటితదంతారావణోదారికిన్
కులస్త్రీస్వర్గ గోపురాలికో, యేగన్ గ, వ్యాయామవచ
శ్శక్తిత్వం బయి, యందుఁ ద్వత్ప్రియపరిక్షేత్రంబు దిక్ష్వన్ వనం,
బేలా వ్యాధి వశింప దింక? భవహారీ! భక్తచింతామణీ॥ ౨౦

మ॥ అతిభక్తిం బగునాపదంబు, మధురం బౌనీదునామంబు, నేఁ
బ్రతివారంబును శ్రద్ధ, భక్తి, నియతిం, బాటించి సేవించెదన్;
మతి నానాటికి రోసి వాద్యమునకున్; భద్రాత్మ! యన్యం బొకం
డె తెవుల్ మాన్ప నొసంగు మాజ్ఞ దయఁ; దండ్రీ! భక్తచింతామణీ॥ ౨౧

శా॥ కన్నంతేమతి యున్న, దానిం గనుజాగ్రత్తన్ గనున్ డెప్డు; నీ
వున్నన్నట్టులు గాదు వెల్లప్రకు; మద్బుద్ధిన్ సదా సంస్మరిం
తు న్నీ చేసెడుతాదృశోపకృతులన్; భూతాత్మ! నాయత్న మె
ల్ల న్నిర్వీర్య మొనర్చు తెల్లసుప వేలా? భక్తచింతామణీ॥ ౨౨

మ॥ 'సెలవుల్ దెచ్చుచుం గాదు న, న్నెపుడు నీ సేవాసమర్థుండనై
యలసత్వంబున నుందు, నప్పు' డని కొండంతాస, 'మై పిప్పి గా
నలంతం బెట్టుతెవుల్ దొలంప,' వని నైరాశ్యంబు, యుష్మత్కటా
క్షలవంబందు జనించుం; దుంపకు దృఢాశన్; భక్తచింతామణీ॥ ౨౩

మ॥ విసువున్, వేసట, రోంత, నిష్ఫలత, యుద్వేగం, బధైర్యం, బడల్,
వ్యసనం, బోర్వమి, తెంపు, లోంగం జెడుభావంబుల్ సుడిం బెట్టుమా
నస, మీవ్యాధిపయోధి నీదను బితానం బట్టి నీపాద మిం
క సుఖించున్; దరిం జేర్పు నింకుముద మొందన్; భక్తచింతామణీ॥ ౨౪

శా॥ స్వాంతంబందును దుర్వితర్కము, నవిశ్వాసంబు, నాస్తిక్య, మ
జ్ఞానంబున్ దలచూప కున్నం, బరమాత్మా! తావకాంఘ్రిద్వయీ
చింతానందశతాంశమేని, నిఖిలక్షిత్యాధిపత్యంబు సా
టేనా? తాస్వర్గపతిత్వ మైనం గలదా యీ? భక్తచింతామణీ॥ ౨౫

మ॥ జడిగా నాకనుదోయి రే దొరలుబాష్పశ్రేణి, యీనీకువం
బడి పాదంబుల విచ్చవిచ్చగ, భవద్ధ్యానంబు రంజించెనో,
యడలుం జూడంగ లేని నీకనికరం బవ్వారి గావించెనో,
యయు ముక్తాళిన్; సదుదర్కమూది యది నా; కో భక్తచింతామణీ॥ ౨౬

శా॥ కారుంజీకటి గ్రమ్మకే గడచి, యర్కజ్యోతి తోంచెంచుచోం,
దారు న్నిద్దుర; దుఃఖధామ రుజ యంతం బొందు, నాపై భవ
త్కారుణ్యం బుదయించునన్న కుట మేల్కాంచి న్నిరుసున్ వీడ; నా
కారోగ్యంబుదినంబుగా న్నిదియ ధ్రువం బౌ; భక్తచింతామణీ॥ ౨౭

మ. అడుగుల్ చుట్టిన వేడియశ్రువులు నేవట్టున్ దొరంగించి పా
క్కుడురేగా, భవదంతరంగము గరంగెన్; దానికిం దేవ! య
ప్పుడె తారాకృణగ నాకె లో నుడుకు; చెయ్యొల్, భక్తవుల్లంబు, నె
క్కుడు శోధింపక, తేర తీరుపవు కోర్కుల్; భక్తచింతామణీ. ౨౮

మ. గదమున్, దెబ్బను గొట్టి ధా మ్మనఁగ డంకామీఁద, నేఁ దూల్తుఁ, ద్వ
త్పదపద్మద్వయచింతనామృతరసాస్వాదైకదీక్షన్; బదిం
బదిగా నిన్ భవరోగవైద్యుఁ డని యామ్నాయంబు చాటించుఁ; బ
ల్కుదిమిన్నుల్, మను నిట్టిదైన, మృష యౌనా? భక్తచింతామణీ. ౨౯

మ. "గురుమూర్తుల్ గురుశిష్యు లిర్వురును, నాకుం గూర్చు చందిం తిరిగో
చరతన్, గోచరతన్, బదంబులును భైషజ్యంబుఁ; దత్సేవ మేల్
పొరయం జేయదె?" యన్ ధృతిన్ బలికితే "మోగించి డంకాఁ, గళీ
దినుజం దూలుతు" నంచు; నిట్టి శక్తి కే; భక్తచింతా... ౩౦

శా॥ అది వ్యాకరియు పెన్మదుంగున నటీణాత్సనీధవాఘుం బలెన్,
తే దన్మ్రదిరి దాఁగి, తో నుబుసుమన్, వేధించు శ్లేష్మంబు న;
న్నో దేవా! కరుణానిధీ! చెవికి రాదో నాదుకూ? యేల రా
వో దార్వం బదభక్తుఁ, దీర్పను గదా? భో భక్తచింతామణీ॥ ౩౧

శా॥ ఆకాశంబున జోతులై వెలుఁగున క్షుత్రోత్రివాచం యమా
నీకం బాకడ కింత చేరు వగుటన్ వీక్షింపఁగాఁ జాలినో;
కాకీనీ నెటు నిన్నుఁ జూడఁగల నాకస్తిం బ్రిదర్వంము నో?
నీక న్నెల్లఁ గనుం; దబంగు రుజబంధిన్ ; భక్తచింతామణీ॥ ౩౨

శా॥ ఈనిశ్వబ్దపు రేయి వ్యాఘ్రరముతో నేఁ బెట్టునీకూయి నీ
వినుల్ సోఁకక పోదు; దాని సెకచే, వెన్నన్ దలంచుచు నీ
డౌనుల్లంబు గరంగకుంపె; దను నోం చాపాసఁ జూతున్ దెసల్;
నే నాలింతు బయల్; గుసుగ్పవె యొడల్ నే; భక్తచింతామణీ॥ 33

మ॥ సురవుల్ బెగ్గిలఁజేయఁ గా ర్చుఁగుచెవుఁగున్మూన్నేయి, యూపొంగు చె
చ్చెరఁ బో కార్చ్యుఁగుడెఁబు, నామాఁకిఁ దోఁచె , ఆతుకం బట్టి యూ
పిరయాడం దెరువీనిదుప్కృనఁ, తద్వృద్ధిఁ దుటం బాపుత్వ
చ్చరణధ్యానమరందసేవనము, సెంచ ; భక్తి చింతామణీ॥ ౩౪

మ॥ అడుసుం ద్రొక్కి, తొలంప దాని, జలమున్ యాచింపుకం టెన్నఁడం,
సెడగా దానికి సోసఁల్లుట; దవు ళ్లిక్కట్లఁ దూలింపు మం
చడుగన్ వేసరి, క్రొసెదన్ భవహరం బొమార్గమే నాత్రి ; నీ
యడుగుంజాడలఁ దిప్పవ: న్నమృతధామా! భక్తి చింతామణీ॥ ౩౫

శా॥ ఆకాశం, బనిలంబుఁ, దేజము ను, దోయం, బుర్వి, లేనట్టిచో,
నీకాంతఁబు వచింపువాఁడు గలఁడే, నీ యుద్యోదర వానికి ,
నీకంటెం బడి కుండఁ గార్య మొకటిన్ నేఁ జేయఁగాఁ జాలినన్;
వాక్యఃథంబు లడంపు; సర్వదురితఘ్నా! భక్తి చింతామణీ॥ ౩౬

మ॥ దురితవ్యాధిభవంబు లంచు, దరి, హద్దున్, లేసెడారన్, మహా
మరుభూమిన్, మకరాలయంబు, స్మరియింపం జేయు; నన్ గర్తమం
దురలం ద్రొయఁ, దరింప నా వెరవుఁ. గన్పట్టిన్; నినుం గట్టి; నా
కరుసంబుం గలిగింపు మర్త్యగతిఁ బ్రొపై; భక్తి చింతామణీ॥ ౩౭

మ॥ భవరాహిత్యము నాకు సల్పిన, భవద్బ్రహ్మాండసంసర్జన
వ్యవహారంబున లేమి లోప మగునా? త్రైలోక్యమం దుండనా?
భువి సర్గంబయి, కాక పోనో దిఃః? నన్ ముక్తాత్ము లైనట్టి నీ
వివిధాస్థానకపీఠులం గలుపు భావన్; భక్తి చింతామణీ॥ ౩౮

మ॥ పరిణివారం బొకకవ్యసిద్ధఫలముం బత్తూరునకాలంబునన్
క్షితిపై రాల్చురసాల మున్నయెడ, నిన్ జింతామణీయానుబం
ధత మోభేదకపద్యరత్నము లటుల్ నాబుద్ధిఁ దోఁపించుభ
వ్యతరుం బోలుతు దానితో; నమృతనామా! భక్తి చింతామణీ॥ ౩౯

సంపూర్ణము.